# విశాలాంధ్ర

## కృష్ణా, ఎన్టీఆర్ గుంటూరు, పల్నాడు

సోమవారం 23 జూన్ 2025 8 పేజీలు


### అధికారం ఉన్నా... లేకున్నా...

# నిరంతరం ప్రజాపక్షమే!

**జంగాల అజయ్‌కుమార్**

**విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ :** భారత కమ్యూనిస్టు పార్టీ అధికారంలో ఉన్నా, లేకున్నా నిరంతరం ప్రజాపక్షాన పోరాటం చేస్తుందని ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు జంగాల అజయ్‌కుమార్ స్పష్టం చేశారు. గుంటూరు శ్రీనగర్ కాలనీలోని మహబూబ్ జెండా చెట్టు 51వ డివిజన్ సీపీఐ శాఖ మహాసభ స్థానిక సీపీఐ నాయకులు రెహమాన్ అధ్యక్షతన ఆదివారం జరిగింది. ఈ మహాసభకు ముఖ్యఅతిధిగా హాజరైన జంగాల అజయ్‌కుమార్ మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ స్వాతంత్రం రాకముందు 1925 డిసెంబర్ నెల 26న ఆవిర్భవించి పేద, బడుగు, బలహీన వర్గాల కోసం నిరంతరం పోరాటం చేస్తుందని చెప్పారు. పార్టీ పుట్టి 100 సంవత్సరాలు నడుస్తున్నా యని, ఈ వంద సంవత్సరాల సుదీర్ఘ ప్రయాణంలో అనేక పోరాటాలు నిర్వహించిందని గుర్తుచేశారు. స్వాతంత్ర ఉద్యమంలో పాల్గొన్న కమ్యూనిస్టు కార్యకర్తలు జైలు జీవితం గడిపారని తెలిపారు. నేటికీ పుట్టగొడుగుల్లా అనేక రాజకీయ పార్టీలు ఆవిర్భవించినప్పటికీ మధ్యలోనే కనుమరుగయ్యాయని చెప్పారు. నేటికీ అధికారం ఉన్నా లేకున్నా కార్మిక, రైతు, పేద వర్గాల ప్రజలు, యువత కోసం పాటుపడు తున్న ఏకైక పార్టీ కమ్యూనిస్టు పార్టీ(సీపీఐ) అని అన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో జమీందారీ, జాకీర్‌దారీ, రాజాభరణాల రద్దు కోసం మునుసుబు, కరణం తదితర ప్రజావ్యతిరేక విధానా లపై పోరాడి భూస్వాములకు ఎదురొడ్డి నిలిచిన పార్టీ సీపీఐ అన్నారు. నాటి పూర్వ సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శి అమరజీవి కామ్రేడ్ చంద్ర రాజేశ్వరరావు పిలుపుమేరకు దేశవ్యాప్తంగా ఎన్నో మిగతా 2 లో ...

అడుగుకు ఒక గొయ్యి గజానికి ఒక గుంత కనుచూపుమేర కంకరతో తేలిన రహదారి దుమ్ము ధూళితో కనిపించని రోడ్డు ఇది ఎన్టీఆర్ జిల్లా ఏకొండూరు మండలంలోని రామచంద్రాపురం రహదారి పరిస్థితి ... రోడ్డుతో ప్రజలు ఉక్కిరిబిక్కిరి కావాల్సిందే దశాబ్ద కాలంగా ఈ రోడ్డు పరిస్థితి ఇలా ఉంది అంటే అతి శక్తి కాదు... 4

తమ సమస్యలను పరిష్కరిస్తేనే రాజధాని నిర్మాణానికి భూములు ఇస్తామని రైతులు స్పష్టం చేశారు. భూ సమీకరణలో ఆదివారం స్థానిక శాసనసభ్యులు తెనాలి శ్రావణ్ కుమార్ మోతడక, లచ్చన్నగుడిపూడి, ముక్కా మల గ్రామాలలో రైతులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులు తమ అభిప్రాయాలను తెలిపారు. 7

# అభివృద్ధి కమ్యూనిస్టులతోనే సాధ్యం

**భవిష్యత్తు కార్యచరణకు రూపకల్పన**

**-ర్యాలీలో జి.కోటేశ్వరరావు**

**విశాలాంధ్ర-విజయవాడ:** కమ్యూనిస్టులతో నగరాభివృద్ధి సాధ్యమని సీపీఐ నగర కార్యదర్శి జి కోటేశ్వరరావు స్పష్టం చేశారు. నగరంలోని 38, 39 డివిజన్‌లో మహాసభలలో పార్టీ నాయకులు గుంటి భాస్కరరావు అధ్యక్షతన శనివారం జరిగింది. తొలుత నాలుగు స్తంభాల సెంటర్, కామకోట నగర్, కుమ్మరపాలెం సెంటర్, వరకు పెద్దఎత్తున ర్యాలీ చేపట్టారు. అనంతరం స్థానిక అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించగా, ప్రజానాట్య మండలి నాయకులు ఆర్ పిచ్చియ్య, షేక్ నజీర్ ఆలపించిన విప్లవ గేయాలు పలువురిని ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా జి కోటేశ్వరరావు మాట్లాడుతూ రానున్న 3 సంవత్సరాలకు సంబంధించిన భవిష్యత్తు కార్యచరణ చేపట్టేందుకు మహాసభల్లో చర్చించుకోవడం జరుగుతోందన్నారు. గత రెండు పర్యాయాలు కమ్యూనిస్టుల పాలనలో అందించిన సేవలను నగరవాసులు గుర్తించాలని కోరారు. నగరంలోని మంచినీటి సదుపాయం, డ్రైనేజీ, విద్యుత్ వంటి వివిధ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి నగర పురోగతికి కృషి చేయడం జరిగిందన్నారు. కొండప్రాంతవాసులకు మౌలికసదుపాయాలు కల్పించిడంలోను తనదైన ముద్రవేయడం జరిగిందన్నారు. కమ్యూనిస్టుల పాలన అనంతరం పాలకులు విజయవాడ అభివృద్ధిని విస్మరించారని ఆరోపించారు. కొండప్రాంతవాసులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కరించడంలో విఫలమయ్యారని మిగతా 2 లో ...

# కార్పొరేట్ కొమ్ముకాస్తున్న ప్రభుత్వాలు

**సీపీఐ పల్నాడు జిల్లా కార్యదర్శి**

**మారుతి వరప్రసాద్**

**విశాలాంధ్ర-పెదకూరపాడు :** కార్పొరేట్ శక్తులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కొమ్ముకాస్తున్నాయని పల్నాడు జిల్లా సీపీఐ కార్యదర్శి మారుతి వరప్రసాద్ విమర్శించారు. ఈ మేరకు ఆదివారం నియోజకవర్గ కేంద్రమైన పెదకూరపాడులో మండల సీపీఐ మహాసభ నిర్వహించారు. ఈ సమావేశానికి ఎన్.ఏసోబు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా మారుతి వరప్రసాద్ మాట్లాడుతూ స్థానిక సమస్యలపై సీపీఐ పార్టీ కార్యకర్తలు ఎప్పటికప్పుడు స్పందించి సమస్య పరిష్కారమయ్యే దిశగా అధికారులను కలవాలన్నారు. నేడు బీజేపీ ఎన్‌డీఏ మూడవసారి అధికారంలోకి వచ్చి పేద, అట్టడుగు వర్గాల ప్రజలకు తినడానికి తిండి లేకుండా చేస్తుందని మండిపడ్డారు. ప్రభుత్వ ఆస్తులను తన మిత్రులైన ఆదాని, అంబానీలకు దోచిపెడుతున్నారని విమర్శించారు. కార్మిక, రైతు వ్యతిరేక విధానాలను ప్రభుత్వాలు అవలంబిస్తూనే ఉన్నాయని, ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్ పరం చేస్తుందని ధ్వజమెత్తారు. రాష్ట్ర విభజన సమయంలో ఇస్తామన్న విభజన హామీలను మిగతా 2 లో ...

### ప్రజా, కార్మిక, రైతు వ్యతిరేక విధానాలను

# ప్రతిఘటించాలి

**విశాలాంధ్ర-మంగళగిరి :** కేంద్రంలోని నరేంద్ర మోదీ అవలంబిస్తున్న ప్రజా, కార్మిక, రైతు వ్యతిరేక విధానాలను ప్రతిఘటించాలని సీపీఐ నియోజకవర్గ మిగతా 2 లో ...

(మొదటి పేజీ తరువాయి)

# అధికారం ఉన్నా... లేకున్నా... నిరంతరం ప్రజాపక్షమే

భూ పోరాటాలు చేసి పేద ప్రజలకు ఇళ్ల స్థలాలు పంచిపెట్టిన పార్టీ సీపీఐ అని గుర్తుచేశారు. ఆ స్ఫూర్తితో గుంటూరు జిల్లాలో ఎనిమిది రోజులపాటు నిరాహార దీక్షలు చేసి నగరంలో చంద్ర రాజేశ్వరరావు నగర్, ప్రగతి నగర్‌లలో వేల మందికి ఇళ్ల స్థలాలు ఇచ్చామని అన్నారు. గుంటూరు ఉమ్మడి జిల్లాలో వినుకొండ ఆజాద్ నగర్, పిడుగురాళ్ల, దాచేపల్లి, నరసరావుపేటలో అనేక భూ పోరాటాలు చేసి పేద ప్రజలకు నివాస స్థలాన్ని పంచిపెట్టామని అన్నారు. కులం లేని, మతం లేని ఆర్థిక అసమానతలు లేని సమసమాజం కోసం పోరుబాటలో పయనిస్తున్న పార్టీ సీపీఐ అని, ఇంకో వందేళ్లు గడిచిన నిర్భీతంగా నిలబడే పార్టీ సీపీఐ అని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సూపర్ సిక్స్ హామీలు పేరుతో అధికారంలోకొచ్చి ప్రజలకు తూతూ మంత్రంగా హామీలను అమలు చేస్తూ మోసం చేస్తుందని మండిపడ్డారు. తక్షణమే ఇచ్చిన హామీలన్నింటిని అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. లేనిపక్షంలో అంచలంచలుగా పోరాటాలకు ముందుకు సాగుతామని హెచ్చరించారు. సీపీఐ నగర కార్యదర్శి కోట మాల్యాద్రి మాట్లాడుతూ మూడు సంవత్సరాలకు ఒకసారి వచ్చే సీపీఐ మహాసభల జయప్రదం కోరుతూ నగర, జిల్లా, రాష్ట్ర, జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని కోరారు. నగర మహాసభలు జూలై 24వ తేదీన గుంటూరు శారదాకాలనీలో జరుగుతున్నాయని తెలిపారు.

**నూతన కమిటీ ఎన్నిక:**

మహాసభ అనంతరం 51వ డివిజన్ నూతన కమిటీని ఎన్నుకున్నారు. కార్యదర్శిగా షేక్ వలితో పాటు తొమ్మిది మంది కమిటీ సభ్యులు, ఇద్దరు ఆహ్వానితులుగా ఎన్నుకున్నారు. ప్రజా సమస్యలపై స్థానికంగా నూతనంగా ఎన్నుకోబడ్డ కమిటీ సభ్యులు పోరాటాలు ఉధృతం చేయాలని నాయకులు పిలుపునిచ్చారు.

## అభివృద్ధి కమ్యూనిస్టులతోనే సాధ్యం

విమర్శించారు. కమ్యూనిస్టుల ఆవశ్యకతను ప్రజలు గుర్తించి రాబోయే రోజుల్లో ఆదరించాలని కోరారు. సీపీఐ 24వ నగర మహాసభను జూలై 7,8,9 తేదీల్లో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా నగరంలోని 64డివిజన్‌లో మహాసభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం డివిజన్ పార్టీ 9మంది కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు. నూతన కార్యదర్శిగా కంచర్ల నాగేశ్వరరావు, సహాయ కార్యదర్శులుగా ముదిలినాగేశ్వరరావు, కోట రాంబాబు లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ మహాసభలో నగర పార్టీసహాయ కార్యదర్శి లంక దుర్గారావు, నక్క వీరభద్రరావు, కార్యదర్శి వర్గ సభ్యులు పంచదార్ల దుర్గాంబ,మూలి సాంబశివరావు, సీనియర్ పార్టీ నాయకులు జి. సింహాచలం తదితరులు పాల్గొన్నారు.

## కార్పొరేట్ కొమ్ముకాస్తున్న ప్రభుత్వాలు

గాలికి వదిలేసారని, వామపక్ష పార్టీలు రాజీనామాలతో..విద్యార్థుల బలిదానాలతో నాడు పోరాడి సాధించుకున్న విశాఖ ఉక్కును ప్రైవేటుపరం చేయడానికి చూస్తుందని మండిపడ్డారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ ఖండించాలని పార్టీ కార్యకర్తలకు ఆయన పిలుపునిచ్చారు. సీపీఐ సహాయ కార్యదర్శి కాసా రాంబాబు, సీపీఐ కార్యవర్గ సభ్యులు ఎ.రాము మాట్లాడుతూ రాష్ట్ర, జిల్లా మహాసభలు జరుగుతున్న నేపథ్యంలో శాఖా మహాసభలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. పార్టీ శాఖలు బలపడి ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేద్దామన్నారు. అనంతరం మండల సీపీఐ నూతన కార్యవర్గాన్ని ఎన్నిక నిర్వహించారు. ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు మండల సీపీఐ పఠాన్ నాగులు మీర. వీరితో పాటు 15 మంది కౌన్సిల్ సభ్యులు, ఆరుగురు మండల కమిటీ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు నియోజవర్గ సీపీఐ కార్యదర్శి మునుగోడు శ్రీనివాసరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో అభ్యుదయ రచయితల సంఘం కార్యదర్శి కొమ్మాలపాటి, పల్నాడు జిల్లా సీపీఐ కార్యవర్గ సభ్యులు భైరవటం రామకృష్ణ తదితరులు పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో మండల సీపీఐ నాయకులు మాధవి, సుధాకర్, మండల సీపీఐ కార్యదర్శి నాగుల్ మీర, కూరపాడు శాఖ కార్యదర్శి ఏసోబు, రత్నబాబు, రాజేష్, అడపాల వీర రాఘవయ్య, మార్కు, మస్తాన్ వలి, బసవయ్య, వెంకటేశ్వర, సుభాని, నాగూర్, రామాచారి, సైదా తదితరులు పాల్గొన్నారు. అనంతరం పెదకూరపాడు రైల్వే జోన్ వాగు నిర్మాణం, హాస్పిటల్ అభివృద్ధికి, కళ్యాణ మండపం, కాలచక్రం, రోడ్డు అభివృద్ధికి పలు కార్యక్రమాలపై తీర్మాను ప్రవేశపెట్టి ఆమోదం తెలిపారు.

# ప్రజా, కార్మిక, రైతు వ్యతిరేక విధానాలను ప్రతిఘటించాలి

కార్యదర్శి చిన్ని తిరుపతయ్య అన్నారు. ఆదివారం మంగళగిరి మండలం నూతక్కి గ్రామంలోని సీపీఐ కార్యాలయంలో శాఖ మహాసభ జరిగింది. ఈ మహాసభకు సీపీఐ సీనియర్ నాయకులు నూతక్కి శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు. ఈ మహాసభకు ముఖ్యఅతిథిగా హాజరైన సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి చిన్ని తిరుపతయ్య తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ కేంద్రంలో గత 11 సంవత్సరాల కాలంలో అధికారంలో ఉన్న నరేంద్ర మోదీ ప్రభుత్వం రైతుల సమస్యలను పరిష్కరించడంలో పూర్తిగా విఫలమైందని ఆయన అన్నారు. పండిన పంటకు గిట్టుబాటు ధర లేక రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్న కేంద్ర ప్రభుత్వం నిమ్మకునీరెత్తినట్లు వ్యవహరిస్తుందని ఆయన విమర్శించారు. నిత్యవసర ధరలు ఆకాశాన్ని అంటుతున్న అదుపు చేయడంలో కేంద్ర ప్రభుత్వం విఫలమైందని అన్నారు. నరేంద్ర మోదీ దేశాన్ని కార్పొరేట్ సంస్థలకు దోచిపెడుతున్నారని తిరుపతయ్య మండిపడ్డారు. గత ఎన్నికల ముందు నరేంద్ర మోదీ రైతుల వద్దకు వచ్చి ధర్నా చేస్తుంటే రైతుల సమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇచ్చి క్షమాపణలు చెప్పి మరి వెళ్లిన నరేంద్ర మోదీ తీరా ఎన్నికల్లో అధికారం చేపట్టిన తర్వాత రైతులను నట్టేట ముంచాడని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం అన్ని రంగాలలో పూర్తిగా విఫలమైందని ఆయన అన్నారు. అదేవిధంగా నరేంద్ర మోదీ ప్రభుత్వం నియంతృత్వ విధానాలను ప్రతిఒక్కరూ తిప్పికొట్టాలని ఆయన పిలుపునిచ్చారు. కార్మికులు పోరాడి సాధించుకున్న హక్కులను హరిస్తూ కార్పొరేట్ పెట్టుబడుదారులకు దాసోహం అనేలా కార్మిక చట్టాలను మార్పు చేయడానికి చూస్తుందని వాటిని కార్మిక సంఘాలు అన్నీ మరో విప్లవాత్మకమైన పోరాటం చేయడానికి సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ముందుగా మృతవీరులకు సంతాపాన్ని తెలియజేశారు.

**నూతక్కి గ్రామ శాఖ నూతన కమిటీ ఎన్నిక:**

సీపీఐ నూతక్కి గ్రామ శాఖ కార్యదర్శిగా ఎస్‌కే మదీనా, సహాయ కార్యదర్శిగా నూతక్కి శీనులను ఎన్నుకున్నారు. సీపీఐ నూతక్కి గ్రామ శాఖ సభ్యులుగా ఎస్‌కే మదీనా, కళ్లం మోహన రెడ్డి, నూతక్కి శ్రీనివాస రావు, శ్యామల నాగిరెడ్డి, సయ్యద్ జానీ భాష, ఎండీ షరీఫ్, నూతక్కి కోటేశ్వరరావు కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారు. ఈ మహాసభలో సీపీఐ నియోజకవర్గ సహాయ కార్యదర్శి యార్లగడ్డ వెంకటేశ్వరరావు, మండల కార్యదర్శి జాలాది జాన్ బాబు, బొళ్ళ సాంబిరెడ్డి, భీమిరెడ్డి వెంకటరెడ్డి, నాగయ్య, మహబూబ్ జాని, బాజీ, ఎస్‌కే అన్వర్, గ్రామ శాఖ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా యోగా దినోత్సవం

**విశాలాంధ్ర-విజయవాడ:** ప్రధానిమంత్రి మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు కానూరులోని పింగళి వెంకయ్య మున్సిపల్ పార్కులో యోగా దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో కానూరు 80 అడుగుల రోడ్డు నివాసితుల సంక్షేమ సంఘం పాలక వర్గ సభ్యులు వి వి ప్రసాద్, కె నాగేశ్వరరావు, డి వి సత్యనారాయణ, డాక్టర్ ఎం రంగారావు,కె ఎన్ వి రమణ, టి నరసారెడ్డి, యోగా గురు జె సాంబశివరావు, కానూరు తెలుగుదేశం నేత దోనేపూడి రవికిరణ్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో దాదాపు 100 మంది యోగా అభ్యాసకులు పాల్గొన్నారు. యోగాభ్యాసం అనంతరం స్వచ్ఛాంధ్ర ప్రతిజ్ఞ చేశారు.

## నేడు ప్రజా సమస్యల పరిష్కార వేదిక

**కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**

**విశాలాంధ్ర-విజయవాడ:** ఈ నెల 23వ తేదీ సోమవారం కలెక్టరేట్ లోని పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసల్ సిస్టం) కార్యక్రమం ద్వారా ప్రజల నుండి వినతులు స్వీకరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ ఆదివారం తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రజా సమస్యల పరిష్కారానికి పీజీఆర్ఎస్ ద్వారా అర్జీల స్వీకరణ చేపట్టనున్నట్టు తెలిపారు. కలెక్టరేట్, డివిజన్, మునిసిపల్, మండల కేంద్రాల్లో సంబంధిత అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండి అర్జీలు స్వీకరిస్తారన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. అదేవిధంగా అర్జీదారులు తమ అర్జీలను వెబ్‌సైట్ నందు నమోదు చేసుకోవచ్చని .. నమోదైన అర్జీల స్థితి, సంబంధిత సమాచారం తెలుసుకునేందుకు 1100 కి నేరుగా కాల్ చేయవచ్చన్నారు.

# ఎన్టీఆర్ రాజకీయ జన్మనిస్తే... వైఎస్ఆర్ పునర్జన్మనిచ్చారు

**నెహ్రూ ఆశయ సాధనకోసం కృషిచేస్తాం -వర్ధంతి సభలో దేవినేని అవినాష్**

**విశాలాంధ్ర-విజయవాడ:** మాజీ మంత్రివర్యులు దేవినేని రాజశేఖర్ (నెహ్రూ)కు ఎన్టీఆర్ రాజకీయ జన్మనిస్తే, వైఎస్ఆర్ రాజకీయ పునర్జన్మనిచ్చారని వైఎస్ఆర్‌సీపీ ఎన్టీఆర్ అధ్యక్షుడు దేవినేని అవినాష్ అన్నారు. నెహ్రూ 71వ జయంతి సందర్భంగా ఆదివారం గుణదల రైల్వేస్టేషన్ సమీపంలోని దేవినేని ఘాట్లో ఆయన తనయుడు దేవినేని అవినాష్ తదితర నాయకులు ఘన నివాళు లు అర్పించారు. ఈ సందర్భంగాదేవినేని అవినాష్ మాట్లాడుతూ ఉమ్మడి కృష్ణాజిల్లాలో ఐదు సార్లు ఎమ్మెల్యేగా గెలిచిన నెహ్రూ ప్రజలకు అందించిన సేవలు విశిష్టమైనవని అన్నారు. ఎన్టీఆర్, వైయస్ఆర్ నెహ్రూ ఎంతగానో ప్రేమించారని గుర్తుచేశారు. నగరంలో గత ప్రభుత్వ హయాంలో వివిధ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు అమలు చేశారని గుర్తుచేశారు.

కృష్ణలంక, రామలింగేశ్వరనగర్ ప్రాంతాలలో రిటైనింగ్ వాల్ నిర్మించి, ప్రజల కల నెరవేర్చటం గత ప్రభుత్వం చేసిందని అన్నారు. మాజీ మంత్రివర్యులు మేరుగ నాగార్జున మాట్లాడుతూ రాజకీయాలలో నెహ్రూలాంటి నేతలు అరుదుగా ఉంటారని అన్నారు. న్యాయం కోసం నెహ్రూ రాజకీయాలు చేసే వ్యక్తి అని అన్నారు. నెహ్రూ తనయుడు దేవినేని అవినాష్ సమస్యలు ఎక్కడ ఉంటే అక్కడ ఉండి పోరాడతారని కితాబునిచ్చారు. ప్రతి పేదవాడి గుండెచప్పుడుగా అవినాష్ పనిచేస్తున్నాడని తెలిపారు. కేసులు కూడా లెక్కచేయకుండా జగన్కు అండగా నిలబడ్డాడని అన్నారు. మాజీ ఎమ్మెల్యే కైలా అనిల్ కుమార్ మాట్లాడుతూ నెహ్రూ లాంటి నాయకుడు ఉమ్మడి కృష్ణాజిల్లాలో మరొకరు లేరని గుర్తుచేశారు. నెహ్రూ దగ్గరకు వెళ్తే ఎలాంటి సమస్యైనా

పరిష్కారమవుతుందని ప్రజలు నమ్మేవారని తెలిపారు. జగన్ అవినాష్ ఎంతో ప్రేమిస్తారని అన్నారు. నెహ్రూ బాటలోని అవినాష్ కూడా ప్రజల కోసం కష్టపడి పనిచేస్తున్నాడని అన్నారు. అవినాష్ మంచి భవిష్యత్తు ఉంటుందని తెలిపారు. అనంతరం నగరంలోని గుణదల వంతెన సెంటర్, చుట్టుగుంట, రమేష్ హాస్పిటల్ రోడ్డు తదితర ప్రాంతాలలో నెహ్రూ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ సీనియర్ నాయకులు కడియాల బుచ్చిబాబు, ఫ్లోర్ లీడర్ వెంకట సత్యనారాయణ, డిప్యూటీ మేయర్ బెల్లం దుర్గ, వైసీపీ కార్పొరేటర్లు, తదితరులు పాల్గొన్నారు.

# నగరంలో పారిశుధ్యం అస్తవ్యస్తం

## -59 డివిజన్ మహాసభలో జి కోటేశ్వరరావు

**విశాలాంధ్ర-విజయవాడ:** నగరంలో పారిశుద్ధ్యం అస్తవ్యస్తంగా ఉండటంతో దోమలు ప్రభావం తీవ్రతరమవుతోందని సీపీఐ నగర కార్యదర్శి జి కోటేశ్వరరావు అన్నారు. 59 వ డివిజన్లో పార్టీ రెండవ మహాసభ అమరజీవి ఎస్ కే సుభాని సాటూరి అప్పలరాజు ప్రాంగణంలో ఆదివారం జరిగింది,ఈ మహాసభకు ముఖ్యఅతిథిగా హాజరైన జి కోటేశ్వరరావు మాట్లాడుతూ వర్షాలు ప్రభావం, డ్రైనేజీలో పేరుకుపోయిన మురుగు ప్రభావం దోమలు విస్తరిస్తున్నాయిని, దీంతో నగర ప్రజలు తీవ్ర అనారోగ్యాలకు గురువుతున్నారని తెలిపారు. దోమలు నివారణకు మున్సిపల్ అధికారులు ముందస్తు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. నగరంలోని పలు ప్రాంతాల్లో డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేకపోవడంతో కొద్దిపాటి వర్షానికే రహదారులు పూర్తిగా మునిగిపోతున్నాయని దీంతో ప్రజలు వివిధ ప్రదేశాలకు వెళ్లాలంటే తీవ్ర ఇబ్బందులకు గురవుతున్న పరిస్థితులు ఉన్నాయని తెలిపారు. కేవలం ప్రకటనలకే పరిమితం కాకుండా రాజధానిలో భాగమైన విజయవాడ నగర అభివృద్ధికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. డివిజన్లో పెరుగుతున్న దోమలపై యుద్ధం కార్యక్రమం చేయాలని తీర్మానించింది. ఈ సమావేశంలో పార్టీ నగర సహాయ కార్యదర్శులు లంక దుర్గారావు ,నక్కా వీరభద్రరావు, పార్టీ కార్యదర్శివర్గ సభ్యులు బుట్టి రాయప్ప, ఇన్చార్జ్ కెవి భాస్కర్ రావు హాజరైనారు. నూతన డివిజన్ కార్యదర్శి కంది ఆదినారాయణ సహాయ కార్యదర్శి బి వెంకటరమణ ( చిన్నా) నూతన కమిటీని ఎన్నుకున్నారు.

## నకిలీ పురుగుమందుల ముఠా గుట్టు రట్టు

**విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్):** భారీ స్థాయి నకిలీ పురుగుమందుల ముఠాలో కీలక నిందితుల్లో ఒకరైన రాజేంద్ర చెచానీ అలియాస్ రాజు చెచానీని తెలంగాణ పోలీసులు అరెస్టు చేశారు. మే 28న రాజేంద్రను రాజస్థాన్‌లోని చిత్తోర్‌గఢ్ జిల్లా బస్సీ గ్రామంలోని అతని ఫామ్‌హౌస్‌లో, స్థానిక పోలీసుల సహాయంతో పట్టుకున్నారు. భారత వ్యవసాయ రంగంలో తీవ్ర స్థాయిలో పెరుగుతున్న నకిలీ పురుగుమందుల సమస్యను ఈ కేసు బైటపెట్టింది. చెచానీ గత ఏడేళ్లుగా అక్రమ వ్యాపార కార్యకలాపాలు నిర్వహిస్తూ, చట్టవిరుద్ధమైన నెట్‌వర్క్‌ను నడిపిస్తున్నాడని ఆరోపణలు ఉన్నాయి. చెచానీకి బస్సీలో మహేశ్వరి సీడ్స్ అండ్ పెస్టిసైడ్స్ పేరిట షాపు కూడా ఉన్నట్లు విచారణలో వెల్లడైంది.

## వైభవ్‌కు మాతృవియోగం

**విశాలాంధ్ర, విస్సన్నపేట టౌన్:** విస్సన్నపేట ఆర్యవైశ్య ప్రముఖుడు, తిరువూరు మార్కెట్‌యార్డు ఉపాధ్యక్షునిగా నియమితులు కానున్న కుక్కడపు వెంకట నాగేశ్వరరావు (వైభవ్)కు మాతృవియోగం కలిగింది. నాగేశ్వరరావు తల్లి కుక్కడపు సుశీలమ్మ(80) ఆదివారం తెల్లవారుజామున విస్సన్నపేటలోని ఆమె స్వగృహంలో మరణించారు. సుశీలమ్మ భర్త కుక్కడపు మోహనరావు ఆర్యవైశ్య ప్రముఖునిగా, తెలుగుదేశం పార్టీ నేతగా, తిరువూరు మార్కెట్ కమిటీ డైరక్టర్‌గా పనిచేసి, గతంలోనే మరణించారు. ఆమెకు నాగేశ్వరరావుతోపాటు మరో కుమారుడు కూడా ఉన్నారు. సుశీలమ్మ మరణ సమాచారం తెలుసుకున్న తిరువూరు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు, పలువురు ప్రముఖులు, ఆర్యవైశ్య సంఘాల నేతలు, స్థానికులు ఆమె కుటుంబసభ్యులను పరామర్శించారు.

## సత్ప్రవర్తనతో జీవించండి

**విశాలాంధ్ర-విజయవాడ (క్రైం):** రౌడీలు చట్టం నుంచి తప్పించుకోవటం అసాధ్యమని, బాధ్యతగా మెలగాలని విజయవాడ టూటౌన్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ కొండలరావు అన్నారు. ఆదివారం స్టేషన్ ప్రాంగణంలో రౌడీషీటర్లకు ఆయన కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో నేరాలకు పాల్పడిన వారు, సమాజంలో సత్ప్రవర్తనతో జీవించాలన్నారు. మంచి నడవడికతో కొనసాగాలని సూచించారు. సాంకేతిక పరిజ్ఞానంతో ప్రస్తుతం విచారణ జరుగుతోందని, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠినంగా వ్యవహరిస్తామని హెచ్చరించారు. కుటుంబాలు, పిల్లలు భవిష్యత్ గురించి ఆలోచించాలన్నారు. చట్ట విరుద్ధ పనులకు పాల్పడితే వారి పై ఉకుపాదం మోపతామని హెచ్చరించారు. రౌడీషీటర్ల నేర చరిత్ర, ప్రస్తుత జీవన విధానం, ఉద్యోగ స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. ఈ కౌన్సెలింగ్‌లో ఎస్ఐలు జీ.రాజ నరేంద్ర, ఏ.పద్మారావు, ఎస్.శ్రీనివాసరావు, సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు 'మీకోసం' : కలెక్టర్ బాలాజీ

**విశాలాంధ్ర బ్యూరో మచిలీపట్నం :** కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఈ నెల 23వ తేదీ సోమవారం ఉదయం 10.30 గంటల నుండి ప్రజాసమస్యల పరిష్కార వేదిక మీకోసం కార్యక్రమం నిర్వహించి ప్రజల నుండి అర్జీలు స్వీకరిస్తారని కృష్ణా జిల్లా కలెక్టర్ డీకే. బాలాజీ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలకు పాలన మరింత చేరువ చేయడానికి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థను జిల్లా కేంద్రంతో పాటు అన్ని డివిజన్, మండల కేంద్రాల్లో, మున్సిపల్ కార్యాలయాల్లో కూడా మీకోసం కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. అర్జీదారులు ఈ విషయాన్ని గమనించి తమ ఫిర్యాదులను సమీపంలోని కార్యాలయాల్లో అందచేయ వచ్చునన్నారు. ప్రజలు అర్జీ నమోదు చేసుకోవడంతో పాటు అర్జీ స్థితిని తెలుసుకోవడానికి కాల్ సెంటర్ నెంబర్ 1100కు కాల్ చేసి తెలుసుకోవచ్చున్నారు. ప్రజలు ఈ విషయాన్ని గమనించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవలసినదిగా జిల్లా కలెక్టర్ డీకే. బాలాజీ కోరారు.

## దుస్తుల పంపిణీ

**విశాలాంధ్ర-గుడివాడ :** గుడివాడ నియోజకవర్గంలో ఎన్ని దశాబ్దాలు గడిచిన టిడిపి జెండాను తప్ప మరో జెండాను ఎగర నివ్వనని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. ఎమ్మెల్యేగా ఏడాది నా ప్రయాణంలో ఆటుపోట్లు ఎదురైనా నిజాయితీగా కొనసాగించానని ప్రజలు తనపై చూపిస్తున్న ప్రేమే తన నిజాయితీకి నిదర్శనమన్నారు. శనివారం రాత్రి స్థానిక ప్రజా వేదికలోని టిడిపి కార్యాలయంలో ఆర్యవైశ్య కార్పొరేషన్ రాష్ట్ర వైస్ చైర్మన్ గోకవరపు సునీల్ అధ్వర్యంలో పేద ఆర్యవైశ్య పెద మహిళకు దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెనిగండ్ల ఏర్పాటు చేసిన కేక్‌ను పార్టీ శ్రేణులతో కలసి కట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యేగా ఏడాది నా ప్రయాణంలో ఎన్నో ఆటుపోట్లు ఎదుర్కొన్నానని, కొందరు పనిగట్టుకుని చేసే సొల్లు వాగుల్లను నేను పట్టించుకోనని, నిజాయితీగానే ముందుకు సాగుతున్నానని పేర్కొన్నారు. గుడివాడ నియోజకవర్గంలో ఎన్ని ఎన్నికలు వచ్చినా గెలుపు తెలుగుదేశం పార్టీకి మాత్రమే సొంతం అయ్యేలా ఈ నాలుగేళ్ల కష్టపడి పని చేస్తానన్నారు. గుడివాడలో తెలుగుదేశం జెండా తప్ప మరో జెండా ఎగరనిచ్చే ప్రసక్తి ఉండదన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ స్టేడియం కమిటీ వైస్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, టిడిపి నాయకులు పిన్నమనేని బాబ్జి, చేకూరు జగన్మోహన్రావు, మార్కెట్ యార్డ్ చైర్మన్లు పొట్లూరు రవి, చాట్రగడ్డ రవికుమార్, గుడివాడ టిడిపి అధ్యక్షుడు దింట్యాల రాంబాబు, రూరల్ మండల అధ్యక్షుడు వాసే మురళి, నందివాడ మండల అధ్యక్షుడు దానేటి సన్యాసిరావు, తదితరులు పాల్గొన్నారు.

## కార్యదర్శుల సంఘం అధ్యక్షుడిగా నాగబాబు

**విశాలాంధ్ర- కంచికచర్ల:** ఎన్టీఆర్ జిల్లా పంచాయతీ కార్యదర్శుల సంఘం ఎన్నికలు ఆదివారం జరగ గా కంచికచర్ల మండలం చెవిటికల్లు గ్రామ పంచాయితీ సెక్రెటరీ ఐ నాని బాబు ని అధ్యక్షులుగా ఎన్నుకోవడం జరిగింది. ఉపాధ్యక్షులుగా కొణతాలపల్లి పంచాయతీ సెక్రెటరీ టి సాంబశివరావు, ప్రధాన కార్యదర్శిగా ముక్తేశ్వర పురం గ్రామ పంచాయితీ సెక్రెటరీ జి శ్రీనివాస్ రెడ్డి, జాయింట్ సెక్రటరీగా మక్కపేట పంచాయతీ సెక్రెటరీ పి గోపికృష్ణ, కోశాధికారిగా లింగగూడెం పంచాయతీ సెక్రెటరీ ఏ నరేష్ లను ఎన్నుకోవడం జరిగింది. కార్యవర్గ సభ్యులుగా కన్నవీడు పంచాయతీ సెక్రెటరీ ఎస్.కె మస్తాన్ వలి, కోనాయ పాలెం పంచాయతీ సెక్రెటరీ కే నాగరాజు, షేర్ మహమ్మద్ పేట పంచాయతీ సెక్రెటరీ ఎం వామన్ నాయక్, పెద్దవరం పంచాయతీ సెక్రెటరీ టి బి ఎన్ జనార్దన్ కుమార్ లను ఎన్నుకున్నారు. ఎన్నికల అధికారిగా శ్రీ ఎంవి ప్రసాద్, డిప్యూటీ ఎంపీడీవో విజయవాడ రూరల్ మరియు పంచాయతీ కార్యదర్శుల సంఘం స్టేట్ జనరల్ సెక్రెటరీ రమణ మరియు ఘంటా రామ్మోహన్రావు జిల్లా ఉపాధ్యక్షులు పాల్గొన్నారు.


**CHANGE OF NAME**

**Anne sudharani (Old name ) W/o Satyanarayana,** resident D.No 20/380-1 Panduranga HighSchool Road machilipatnam AP I have changed my name as **kokku Sudharani (New name) W/o** Satyanarayana hereafter my name is known as **kokku Sudharani (New Name) W/o Satyanarayana**


## అభివృద్ధి పథంలో గాంధీ కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్

**విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్):** అభివృద్ధి పథంలో గాంధీ కో-ఆపరేటివ్ బ్యాంక్ ముందుందని బ్యాంక్ చైర్మన్ వేమూరి వెంకట్రావు(చిన్ని) అన్నారు. ఆదివారం విజయవాడ అమ్మ కళ్యాణమండలంలో గాంధీ కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ 97వ సభ జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చైర్మన్ వేమూరి వెంకట్రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ బ్యాంక్ ప్రజలతో మమేకమై దినదినభివృద్ధి చెందుతోందన్నారు.

ఈ సభలో దాదాపు 20 మంది ఖాతాదారులు పాల్గొని తన అభిప్రాయాలను తెలియజేశారన్నారు. దానికి పాలవకవర్గం సభ్యులు అభిప్రాయాలను స్వీకరించారని తెలిపారు. వయో వృద్ధులు, సీనియర్ డైరెక్టర్ వైస్ చైర్మన్ అబ్దుల్ ఖయ్యూమ్ అన్సారీ మాట్లాడుతూ విజయవాడ పటమట బ్రాంచ్‌ను స్వంత స్థలం కొనుగోలు చేసి అందులో భవనం నిర్మాణం చేసి మరికొన్ని బ్రాంచ్‌లు ఏర్పాటుకు ఆమోదం కోరగా, ఆమోదించారు. 2024-25 సంవత్సరానికి 10 శాతం డివిడెంట్‌ను ప్రకటించారు. శతవార్షికోత్సవం నాటికి బ్యాంకుల అభివృద్ధి కోసం కొత్త బ్రాంచ్‌లను ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. బ్యాంకు డైరెక్టర్ కిషోర్ బాబు విజయవాడలోని హెల్ప్ హాస్పటల్ సహయంతో ఉచితంగా ఆరోగ్య పరీక్షా కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. సభ్యులు ఉచిత పరీక్షలను సద్వినియోగం చేసుకున్నారు.


**Andhra Pradesh Grameena Bank**
**ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్**
A Government undertaking sponsored by Union Bank of India

**బహిరంగ వేలం ప్రకటన**

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయడమేమనగా ఈ దిగువ కనబరచిన వ్యక్తులు మా బ్యాంకు నందు బంగారు నగలు తాకట్టు పెట్టి తీసుకున్న ఋణములు గడువు తీరినను ఇంకనూ తిరిగి చెల్లించలేదు. సదరు వ్యక్తులు ది. 07-07-2025వ తేది సోమవారం లోపు నగలు విడిపించుకోవలయును. లేనిచో వారి బకాయిలు రాబట్టుకొనుటకు బ్యాంకు నిబంధనలు అనుసరించి ది. 07-07-2025 సోమవారం మధ్యాహ్నం 3 గంటలకు బ్యాంకు ఆవరణములో బహిరంగ వేలం వేయుటకు నిర్ణయించడమైనది.

**షరతులు :** 1. నోటీసులు చేరనివారు ఇదే ఆఖరి నోటీసుగా భావించవలయును. 2. ఈ ప్రకటన ఖర్చు అప్పుదారి భరించవలెయును. 3. ఈ వేలంలో పాల్గొనువారు బ్యాంకు నిబంధనలు ప్రకారం ఆధార్/ఓటర్/పాన్‌కార్డులతో పాటు వచ్చి వేలం తేది మధ్యాహ్నం 3 గంటల లోపు పేర్లను నమోదు చేసుకుని ధరావత్తు సొమ్ము రూ. 5 వేలు చెల్లించవలయును. 4. వేలం పొందిన వారు మిగిలిన సొమ్మును వెంటనే చెల్లించి నగదు స్వాధీనం చేసుకోవలయును. లేనిచో ధరావత్తు సొమ్ము కోల్పోవుదురు. 5. ఏటువంటి కారణములు తెలుపకయే వేలం వాయిదా వేయుటకు, నిలుపుదల చేయుటకు పూర్తిగా / పాక్షికంగా రద్దు చేయుటకు బ్యాంకు వారికి సర్వహక్కులు కలవు.

| వ. నెం. | అకౌంటు నెంబరు | అప్పుదారుని పేరు మరియు తండ్రి / భర్త చిరునామా | నగలు బరువు (గ్రాములలో) | తీసుకున్న అప్పు రూపాయిలలో |
|---|---|---|---|---|
| 1. | 50062456221 | శ్రీమతి దిరిశం ప్రసన్న రాంబాబు, డోర్.నెం 12-26 ఘంటశాల (పోస్ట్ & మం.) కృష్ణాజిల్లా - 521 133 | 4.60 గ్రాములు | రూ. 16,000/- |

# అధ్వానంగా రామచంద్రాపురం రహదారి

### అడుగుకు ఒక గొయ్యి ... గజానికి ఒక గుంత

### గుంతలలో పడి ప్రమాదాల బారిన పడుతున్న వాహనదారులు

విశాలాంధ్ర-ఎ కొండూరు : అడుగుకు ఒక గొయ్యి గజానికి ఒక గుంత కనుచూపుమేర కంకరతో తేలిన రహదారి దుమ్ము ధూళితో కనిపించని రోడ్డు ఇది ఎన్టీఆర్ జిల్లా రామచంద్రాపురం రహదారి పరిస్థితి ఈ రోడ్డుపై ఒక కిలోమీటర్ ప్రయాణిస్తే చాలు ఒళ్లంత హునమ వ్వదం ఖాయం. అంతేనా వర్షాకాలం వచ్చిందంటే చెరువును తలపించే రోడ్డుతో ప్రజలు ఉక్కిరిబిక్కిరి కావాల్సిందే దశాబ్ద కాలంగా ఈ రోడ్డు పరిస్థితి ఇలా ఉంది అంటే అతి శక్తి కాదు ఇంత దుర్భరంగా రహదారి ఉంటే కనీసం ఒక తట్ట మట్టి పోద్దాం అనే పాపనా పోలేదు ప్రభుత్వానికి అధికారులకు నిత్యం రద్దీగా ఉండే రహదారి సాయంత్రం సమయానికి వాహనాల రద్దీ ఎక్కువ ఉండడంతో గుంతలలో వాహనాలు నిలిచిపోయి నానా అవస్థలు వర్ణనాతీతం. వాహనదారులు ప్రయాణ నికులు నిత్యం ఈ రహదారిపై ఏదో ఒక ప్రమాదం జరుగుతూనే ఉన్నాయి నిత్యం ప్రమాదాలు చోటుకు రామచంద్రాపురం నిలిచిపోయిందని వాహనదారులు ప్రయాణికులు పదవి వివరిస్తున్నారు రోడ్డు నిర్మాణ పనులు ఆగడానికి కారణం జాతీయ రహదారి నిర్మాణం కావడంతో కొంతమంది గ్రామస్తులు రోడ్డు విస్తరణలో తమ గృహాలు పోతుండడంతో వారు కోర్టును ఆశ్రయించడంతో రహదారి నిర్మాణ పనుల విషయంలో జాప్యం చేస్తున్నారని అధికారులు చెబుతున్న మాట. ఇంత అధ్వానంగా రోడ్డు ఉండడంతో రోడ్డు పక్కనే నివాస గృహాలు ఉండడం వల్ల దుమ్ము ధూళితో వండుకున్న ఆహార పదార్థాలు కూడా దుమ్ముతో నిండిపోతున్నాయని తినడానికి కూడా పనికి రావడం లేదని గ్రామస్తులు చెప్తున్నారు. రెండు నెలల క్రితం జిల్లా కలెక్టర్ ఈ గ్రామ పర్యటనకు వచ్చిన సందర్భంలో గ్రామస్తులు రోడ్డు నిర్మాణ పనులు గురించి అడగగా రోడ్డు నిర్మాణ పనులను త్వర తగిన చేపడ తామని హామీ ఇచ్చారని కానీ ఇంతవరకు పనులు జరగక పోవడంలో ఆంతర్యం ఏమిటో అర్థం కావడంలేదని గ్రామస్తులు అంటున్నారు. ఈ రోడ్డు నిర్మాణ పనులు పై విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాథ్ చిన్ని స్థానిక శాసనసభ్యులు కొలికపూడి శ్రీనివాసరావు కూడా జాతీయ రహదారుల శాఖ అధికారులతో జిల్లా కలెక్టర్ తో మాట్లాడడం జరిగిందనేది సమాచారం ఏది ఏమైనా రోడ్డు నిర్మాణ పనులను తక్షణమే చేపట్టారని గ్రామస్తులు వాహనదారులు ప్రయాణికులు ప్రభుత్వాన్ని డిమాండ్చేస్తున్నారు గతం లో ఈ రహదారి పనులు త్వర తగిన పూర్తి చేయాలని సీపీఐ ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి దోనేపూడి శంకర్ ఆధ్వర్యంలో సీపీఐ మండల బృందం గ్రామస్తులతో కలిసి నిరసన కార్యక్రమాన్ని చేయడం కూడా జరిగింది.

## ఏఐవైఎఫ్ పోస్టర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర-తిరువూరు: స్థానిక సుంకర వీరభద్రరావు భవనంలో ఆదివారం ఏఐవైఎఫ్ ఎన్టీఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.కె సుభాని ఆధ్వర్యంలో పోస్టర్ను ఆవిష్కరించారు. ఏఐవైఎఫ్ రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో ఈ నెల 15 నుండి జులై 15 వరకు జరగనున్న నిరుద్యోగ భృతి ఉద్యోగం ఉపాధి అవకాశాలకై ఉద్యమిద్దామని పిలుపు మేరకు పోరాడుదామని అన్నారు. ఈ సందర్భంగా సుభాని మాట్లాడుతూ సీఎం నారా చంద్రబాబునాయుడు ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. నిరుద్యోగ భృతి, ఉద్యోగం ఉపాధి వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. సూపర్ సిక్స్ యువతకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి డిమాండ్ చేశారు. నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి నెలకు రూ.3 వేలు ఇవ్వాలి డిమాండ్ చేశారు. రాష్ట్రంలోని ప్రభుత్వ శాఖలలో ఖాళీపోస్టుల ను భర్తీచేయాలని కోరారు. యువతకు ఉద్యోగ, ఉపాధి అవకా శాలు కల్పించాలి కోరారు.అమరావతిని ఫ్రీ జోన్గా ప్రకటించి యువతకు ఉద్యోగవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు.

## యోగా డే సక్సెస్ చూసి ఓర్వలేక వైసీపీ విమర్శలు : గోపీచంద్

విశాలాంధ్ర బ్యూరో మచిలీపట్నం : విశాఖ వేదికగా యోగాడే సక్సెస్ చూసి వైసీపీ పరివారం విషం చిమ్మటం ఎంతో దుర్మార్గమని, కల్తీమద్యంతో ప్రజల ప్రాణాలతో చెలగాటమాడిన జగన్ పరివారానికి యోగ అంటే ఏమిటో తెలియదని, ప్రజాహితం కోరే చంద్రబాబు పరిపాలన చూసి ఓర్వలేని జగన్ కు బుద్ధి తెచ్చుకోవాలని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు, కృష్ణాజిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ గొర్రెపాటి గోపీచంద్ అన్నారు. ఆదివారం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం బీచ్ ఫెస్టివల్ నిర్వహించి మచిలీపట్నం పేరుని దేశవిదేశాల్లో ఇమేజ్ని పెంచి పెట్టుబడి దారులను ఆకర్షించి టూరిజం కేంద్రంగా మంత్రి కొల్లు రవీంద్ర తీర్చిదిద్దుతుంటే మాజీ మంత్రి పేర్ని నాని, వైసీపీ నాయకుల కుళ్ళుమోతు తనానికి నిదర్శనం అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, ఎండి ఇలియాస్పాషా, పిప్పళ్ళ వెంకట కాంతారావు, సివి. ఫణికుమార్, కుంభ రవికిరణ్, కోసూరి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## వాసవి కన్యకా పరమేశ్వరి నూతన కార్యవర్గం

విశాలాంధ్ర-నందిగామ:- వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయం నూతన పాలకవ ర్గాన్ని వాసవి కన్యకా పరమేశ్వరి కమిటీ సభ్యులు ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకు న్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. చవట నాగేశ్వరరావును అధ్యక్షుడిగా వనమా నరసింహారావు సెక్రటరీగా మారం వెంకట సత్యనారాయణ కోశాధికారిగా ఎన్నుకున్నట్లు తెలిపారు ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన పాలకవర్గ సభ్యులు మాట్లాడుతూ దేవాలయ అభివృద్ధి, భక్తుల సౌకర్యం మరియు సంస్కృతిక కార్యకలాపాల విస్తరణకు కృషి చేస్తామని తెలిపారు. స్థానిక వ్యాపార వర్గం, సంఘసభ్యులు, మహిళా భక్తులు ఈ ఎన్నికలను హర్షాతిరేకాలతో స్వాగతించారు.

## ఎన్టీఆర్ ఆరోగ్య శ్రీ సేవలను సద్వినియోగించుకోవాలి: రాజా

విశాలాంధ్ర-పెదపారుపూడి : ఎన్టీఆర్ ఆరోగ్య శ్రీతో గ్రామీణ ప్రాంతాలలో ప్రజలకు లభించే వైద్య సౌకర్యాలను సద్వినియోగించుకో వాలని పెలికాన్ ఆసుపత్రి కోఆర్డినేటర్ పల్లెబాట రాజా ఆదివారం అన్నారు. మండల కేంద్రమైన పెదపారుపూడి శ్రీకృష్ణ మందిరం ఎదుట పెలికాన్ ఆసుపత్రి అధినేత డాక్టర్ యలమంచిలి రోజా సారథ్యంలో పెలికాన్ వైద్య సిబ్బందితో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యులు డాక్టర్ ఎం. శంకర్ రెడ్డి, డాక్టర్ జి. భార్గవి పాల్గొని నరాలు, కిడ్నీలో రాళ్లు, షుగర్ వలన పుండ్లు, స్త్రీల సమస్యలు, షుగర్, బిపి, తదితర వ్యాధులు కలిగిన రోగులను పరీక్షించి ఉచిత మందులు పంపిణీ చేసినట్లు రాజా వివరించారు. ఈ కార్యక్రమంలో పి ఆర్ ఓ చికా రాజు, టిడిపి నాయకులు మేడేపల్లి రవి, సాయల వాసు, తదితరులు పాల్గొన్నారు.

## శివప్రసాద్ రైతులకు అందించిన సేవలు నిరుపమానం

విశాలాంధ్ర-కూచిపూడి : మొవ్వ మండల వ్యవసాయాధికారిగా కంచర్ల శివప్రసాద్ ఏనిమిదేళ్లుగా రైతులకు అందించిన సూచ నలు వెలకట్ట లేనిదని అతిథులు పేర్కొన్నారు. మొవ్వ మండల వ్యవసాయాధికారిగా విధులు నిర్వహించి గన్నవరం మండల వ్యవసాయ అధికారిగా బదిలీ అయిన కంచర్ల శివప్రసాద్కు వీడ్కోలు, మొవ్వ మండల వ్యవసాయ అధికారిగా జిల్లా వ్యవసాయ కేంద్రం నుంచి విచ్చేసి బాధ్యతలు చేపట్టిన సురేష్ బాబు నాయక్ స్వాగతం పలుకుతూ ఆదివారం పెదసన గల్లు రోడ్డులోని కూచిపూడి పెదపూడి వర్తకసంఘం కళ్యాణ మండపంలో గ్రామ వ్యవసాయ సహాయకుల ఆధ్వర్యంలో అభి నందన సభను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన వ్యవ సాయ అధికారిగా చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్ర మంలో ఏడిఏ సూరపనేని శ్యామల, చల్లపల్లి ఏవో కే మురళీ కృష్ణ, జడ్పిటిసి రాజులపాటి పార్వతి, బార్లపూడి నీటి సంఘం అధ్యక్షులు తాతినేని పూర్ణచంద్రరావు, మండల వైసీపీ అధ్యక్షుడు రాజులపాటి రాఘవరావు,ఫెర్టిలైజర్స్ యూనియన్ అధ్యక్షుడు దండమూడివంశీకృష్ణ, మండలంలోని పిఏసిఎస్ ల సీఈవోలు, 16 సచివాలయాల వి.ఏ.ఏ.లు, రైతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శివప్రసాద్ దంపతులను, సురేష్ బాబు నాయక్ను శాలువాలతో పూలదండలతో జ్ఞాపికలతో సత్కరించారు.

## అగ్ని ప్రమాద బాధితులకు సాయం

విశాలాంధ్ర బ్యూరో మచిలీపట్నం : లంకిశెట్టి కార్యాలయంలో పెడన నియోజకవర్గం గూడూరు మండలం పోలవరం గ్రామంలో గత వారం జరిగిన అగ్నిప్రమాదంలో సర్వస్వం కోల్పోయిన బాధిత కుటుంబానికి ఆదివారం లంకిశెట్టి ఫ్రెండ్స్ సర్కిల్ ఆధ్వర్యంలో లంకిశెట్టి బాలాజీ సాయం అందించారు. మురాల లక్ష్మీకుమారి ఇల్లు విద్యుత్ షార్ట్ సర్క్యూట్తో జూన్ 17వ తేదీన తెల్లవారు జామున అగ్నిప్రమాదం జరిగి తన సర్వస్వం కోల్పోయానని, ఇంటి దస్తావేజులు, నగదు కాలిపోయి లక్ష రూపాయలకు పైగా ఆర్థిక నష్టం వాటిల్లిం దని,మొవ్వ ఫైర్ స్టేషన్ సిబ్బంది చేసిన ప్రయత్నాలు ఫలించలేదని, కష్టంలో ఉన్న తనకు లంకిశెట్టి ఫ్రెండ్స్ సర్కిల్ తరుపున నిత్యావసర వస్తువులు, చీరలు, 2 వేల రూపాయలు ఆర్థిక సాయాన్ని లంకిశెట్టి బాలాజీ అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ అడపా మురళి, కూతని ఈశ్వర రామాంజనేయులు, సీతంశెట్టి పవన్ తదితరులు పాల్గొన్నారు.

## బడుగు బలహీన వర్గాల ఆశాకిరణం రామకోటి

విశాలాంధ్ర-అవనిగడ్డ: బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మాజీ జడ్పిటిసి సభ్యులు దివంగత అడపా రామకోటి 17 వా వర్ధంతి ఘనంగా నిర్వహించారు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త సింహాద్రి రమేష్ బాబు ఆధ్వర్యంలో అడపా రామకోటి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించి మాట్లా డారు విద్యార్థుల సమస్యలతో పోరాటం చేస్తూ విద్యార్థుల నాయకుడుగా ఆర్టీసీ కండక్టర్ గా విధులు నిర్వహిస్తూ ఆర్టీసీ సమస్యలపై పోరాటం చేసి కార్మిక నాయకులుగా అంచెలు అంచలుగా ఎదుగుతూ అవనిగడ్డ జడ్పిటిసిగా నియోజకవర్గంలోని బడుగు బలహీన వర్గాల వారికి ఎన్నో సేవలు అందించి వారికి ఆశాకిరణంగా నిలిచిన మహోన్నత వ్యక్తి అడపా రామకోటి అని ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో యువ నాయకులు సింహాద్రి వికాస్ రాష్ట్ర ప్రచార విభాగ కార్యదర్శి గాజుల జై గోపాల్ కృష్ణా జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆర్టీఏ విభాగ అధ్యక్షులు పోనమాల నాగరాజు, వైసీపీ అధికార ప్రతినిధి గుర్రం బసవయ్య వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కృష్ణాజిల్లా పంచాయతీరాజ్ అధ్యక్షులు సింహాద్రి వెంకటేశ్వరరావు జెడ్పిటిసి చింతలపూడి లక్ష్మీనారాయణ మండల కో ఆప్షన్ సభ్యులు షేక్ నజీర్ భాష నివాళులు అర్పించారు.

## కూటమి ప్రభుత్వ మంచి పనులను ప్రజల్లోకి తీసుకువెళ్లాలి : స్వర్ణలత

విశాలాంధ్ర-పెడన: కూటమి ప్రభుత్వం చేస్తున్న మంచి పనులను ప్రజల్లోకి బలంగా తీసుకువెళ్లాలని పెడన పట్టణ తెలుగుదేశం పార్టీ పరిశీలకులు తలశిల. స్వర్ణలత అన్నారు. ఈ మేరకు ఆదివారం వీరభద్రపురం కర్షభక్త కళ్యాణమండపం లో జరిగిన 7,8,9 వార్డుల కమిటీల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి వాహబ్ ఖాన్, 7 వ వార్డు ఇంచార్జ్ తమ్మా. భీమయ్య, 8 వ వార్డు ఇంచార్జ్ యక్కల. బసవ, 9 వ వార్డు ఇంచార్జ్ కమ్మగంటి. తెలుగుదేశం పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ‘ఏ స్టూడెంట్ గైడ్’ పుస్తకావిష్కరణ

విశాలాంధ్ర–పెదనందిపాడు : స్థానిక పీఏఎస్ కళాశాల ఎంఈపీ శాఖాధిపతి ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ డాక్టర్ గుర్రం వీర రాఘవయ్య రచించిన ఏ స్టూడెంట్ గైడ్ పుస్తకాన్ని ఆదివారం కళాశాల పాలకవర్గ అధ్యక్షులు కాళహస్తి సత్యనారాయణ, స్థానిక తహశీల్దార్ ఎస్.హేనా ప్రియ, ఉప తహశీల్దార్ షేక్ కరిముల్లాలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పుస్తక రచయిత వీర రాఘవయ్య మాట్లాడుతూ రాబోవు కాలంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ప్రాధాన్యతను దృష్టిలో పెట్టుకొని విద్యార్థులకు ఉపయోగపడే అన్ని విషయాలను పుస్తకంలో పొందుపరిచారన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ కె.ప్రతాప్, వ్యాయామ అధ్యాపకులు డాక్టర్ పాతూరి శ్రీనివాసరావు, అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు నీటి సరఫరా నిలుపుదల

విశాలాంధ్ర–తెనాలి : స్థానిక మద్రాసు రైల్వే గేటు వద్ద వాటర్ పైపు లీకేజి జరగడం వలన రిపేరు పనులు నిమిత్తం సోమవారం తెనాలి పట్టణంలో నీటి సరఫరా నిలుపుదల చేయుచున్నట్టు మున్సిపల్ కమిషనర్ ఆదివారం ఒక ప్రకటనలో తెలియజేశారు. పట్టణంలోని పినపాడు, గాంధీపార్కులోని న్యూ వాటర్ ట్యాంకు, ఉడా కాలని, చినరావూరు నందు గల వాటర్ ట్యాంకుల నందు నీరు నిలుపుదల చేస్తున్నట్టు, పట్టణ ప్రజలు దీనిని గమనించి తమకు సహకరించాలని ఆయన కోరారు.

## పేదలకు సరుకులు పంపిణీ

విశాలాంధ్ర–పెదకాకాని : నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించడమే లుక్ కల్చరల్ మీడియా లిమిటెడ్ వారి ముఖ్య ఉద్దేశమని విజయవాడ టీం అధ్యక్షులు డాక్టర్ డి.రాజశేఖర్ తెలిపారు. ఆదివారం వెనిగండ్ల ఎస్టీ కాలనీలో పేదలకు నిత్యావసర సరుకులైన బియ్యం, నూనె ప్యాకెట్లు, గోధుమ పిండి ప్యాకెట్లు అందజేసినట్లు తెలిపారు. పేద విద్యార్థులకు కావలసిన బుక్స్, విద్యార్థులకు కావలసిన వస్తువులు ఏర్పాటు చేస్తారని వివరించారు. ఇంత గొప్ప కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన లుక్ కల్చర్ మీడియా ఆర్గనైజేషన్‌కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. కార్యక్రమంలో డాక్టర్ కె.సుధీర్ కుమార్, డాక్టర్ కె.మధుబాబు, డాక్టర్ నాయక్, డాక్టర్ ఎంవీ రావు, అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే ఉపేక్షించం: ఎస్ఐ

విశాలాంధ్ర–మంగళగిరి : రౌడీషీటర్లు సత్ప్రవర్తనతో మెలగాలని, ఎలాంటి గొడవలకు, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు, భూదందాలకు పాల్పడకూడదని మంగళగిరి రూరల్ ఎస్సై సిహెచ్ వెంకట్ హెచ్చరించారు. ఆదివారం మంగళగిరి గ్రామీణ పోలీస్ స్టేషన్‌లో రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్ నిర్వహించారు. రౌడీ షీటర్లు సత్ప్రవర్తన కలిగి ఉండాలని, ఎలాంటి గొడవలకు, భూదందాలకు, ప్రజలను భయభ్రాంతులకు గురి చేయడం, దౌర్జన్యాలకు, అసాంఘిక చర్యలకు, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడకూడదని, గ్రామీణ ప్రాంతాలలో విద్వేషాలు సృష్టించకుండా ఉండాలని, అన్ని వివాదాలకు దూరంగా ఉండాలని రూరల్ ఎస్ఐ సిహెచ్ వెంకట్ హెచ్చరించారు. అలాకాకుండా గొడవలు సృష్టించి ప్రజలను భయాందోళనకు గురిచేస్తే పీడీ యాక్ట్ కేసులు నమోదు చేయడం జరుగుతుందని ఆయన రౌడీ షీటర్లను హెచ్చరించారు. గ్రామీణ ప్రాంతాలలో ఎవరైనా రౌడీషీటర్లు, భూదందాలకు, అసాంఘిక చర్యలకు, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడినట్లయితే గ్రామీణ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని గ్రామీణ ఎస్ఐ చిరుమామిళ్ల వెంకట్ గ్రామ ప్రజలకు తెలియజేశారు.

## రోటరీ అధ్యక్షులుగా రాజశేఖర్

విశాలాంధ్ర–మంగళగిరి : మంగళగిరి రోటరీ క్లబ్ నూతన అధ్యక్షులుగా ప్రగడ రాజశేఖర్ ఎన్నికయ్యారు. ఆదివారం సమావేశం చినకాకానిలోని లిటిల్ విలేజ్ హోటల్ ఆవరణలో గాజుల శ్రీనివాసరావు అధ్యక్షతన నిర్వహించారు. ముఖ్యఅతిథిగా 3125 మాజీ గవర్నర్ అన్నే రత్నప్రభాకర్ పాల్గొని ప్రసంగించారు. రెండు తెలుగు రాష్ట్రాల్లోనే మంగళగిరి రోటరీ క్లబ్ సేవా కార్యక్రమాలతో ముందంజలో నిలవడం అభినందనీయమని, భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా 2025–26 నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. రోటరీ క్లబ్ ఆఫ్ మంగళగిరి నూతన అధ్యక్షులుగా ప్రగడ రాజశేఖర్, ఉపాధ్యక్షులుగా అందే మురళి, కార్యదర్శిగా పోరేపల్లి నిరంజన్ గుప్తా, సహాయ కార్యదర్శులుగా కాపరౌతు సుందరయ్య, జొన్నాదుల భిక్షారావు, కోశాధికారిగా కేవీఎస్ ప్రకాశరావును ఎన్నుకున్నారు. పబ్లిక్ రిలేషన్ రావెల శ్రీనివాసరావు, జీవీస్ నాయక్, గోలి శ్రీకాంత్, చనుమోలు గోపాల్, ఉడతా శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## నూవ 2.0 న్యూ ప్రొడక్ట్‌ను ప్రారంభించిన మోడల్స్

విశాలాంధ్ర–గుంటూరు వైద్యం : స్థానిక లక్ష్మీపురంలో ఉన్న మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ వినియోగదారులకు అందుబాటులోకి తీసుకొచ్చిన ‘నూవ 2.0’ న్యూ ప్రొడక్ట్‌ను మోడల్స్ జర్నీ అమృత, శ్రీ లిఖిత, భార్గవి, తనుశ్రీ, శ్రీనిక, అనసూయ, ఖుషిలు అశేష కస్టమర్ల నడుమ ప్రారంభించారు. ఈ సందర్భంగా మోడల్స్ మాట్లాడుతూ చూపరులను ఆకర్షించే విధంగా నూవ 2.0 ఆభరణాలు ఉన్నాయన్నారు. పార్టీవేర్, వెడ్డింగ్ వేర్, ఫ్యామిలీ గెట్ టుగెదర్‌లో ఉపయోగించుకునే విధంగా ఎంతో చక్కగా, ఫ్రెండ్లీ బడ్జెట్‌లో అందుబాటులో ఉన్నాయని, ఇయర్ రింగ్స్, ఓవెల్ బ్యాంగిల్స్, నెక్లెస్ తదితర మోడళ్లు అందుబాటులో ఉన్న నేపథ్యంలో ఆభరణాలు కొనదలచిన ప్రతి ఒక్కరూ గుంటూరు లక్ష్మీపురంలో ఉన్న మలబార్ గోల్డ్ అండ్ డైమండ్ షోరూంను సందర్శించాలని కోరారు. స్టోర్ హెడ్ నదీర్, మార్కెటింగ్ మేనేజర్ గోపీ కిరణ్ మాట్లాడుతూ వినియోగదారులకు అందుబాటులోకి తెచ్చిన ప్రతి ఒక్క ప్రోడక్ట్ 28 ఇంటర్నల్ క్వాలిటీ చెక్ చేసి ఐజిఐ సర్టిఫికెట్‌తో ఇవ్వడం జరుగుతుందన్నారు. గుంటూరు నగర, పరిసర ప్రాంత వాసులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.

## నేడు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక

విశాలాంధ్ర–గుంటూరు కలెక్టరేట్ : గుంటూరు నగర ప్రజల స్థానిక సమస్యల పరిష్కారానికి ఈ నెల 23వ తేదిన ఉదయం 9:30 నుంచి 10:30 గంటల వరకు కమిషనర్ చాంబర్‌లో డయల్ యువర్ కమిషనర్(0863-2224202) కార్యక్రమం నిర్వహిస్తున్నామని, అనంతరం ‘ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక’(పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెస్సల్ సిస్టం) ద్వారా కౌన్సిల్ సమావేశ మందిరంలో మధ్యాహ్నం 1 గంట వరకు ప్రజల నుంచి నేరుగా అర్జీలు, ఫిర్యాదులు తీసుకుంటామని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.

## ప్యారిస్ ఈఫిల్ టవర్ వద్ద యోగా చేసిన డాక్టర్ ఉమా శంకర్

విశాలాంధ్ర–గుంటూరు వైద్యం : ప్రపంచ దేశాలకు యోగా ప్రాముఖ్యతను తెలియజేసిన ఘనత ప్రధాని నరేంద్ర మోదీకే దక్కిందని ప్రముఖ సీనియర్ గైనకాలజిస్ట్ డాక్టర్ శనక్కాయల ఉమా శంకర్ అన్నారు. 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ప్యారిస్‌లోని ఈఫిల్ టవర్ నందు ప్యారిస్ వాసులు, టూరిస్టులతో కలిసి డాక్టర్ ఉమా శంకర్, డాక్టర్ రాజకుమారి కుటుంబ సభ్యులు యోగాసనాలు చేశారు. ఈ సందర్భంగా ప్యారిస్ వాసులకు, టూరిస్టులకు యోగాపై అవగాహన కల్పించారు. అనంతరం డాక్టర్ ఉమా శంకర్ మాట్లాడుతూ యోగాంధ్ర గిన్నిస్ బుక్ రికార్డు సృష్టించడం చాలా సంతోషంగా ఉందన్నారు. విశాఖ కేంద్రంగా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌ల ఆధ్వర్యంలో యోగాంధ్ర కార్యక్రమాన్ని అద్భుతంగా నిర్వహించి నట్లు చాలా సంతోషంగా ఉందని కొనియాడారు. యోగా మన జీవితంలో భాగం కావాలని, ప్రజలు ప్రతిరోజూ ఒక గంట యోగా కోసం సమయం కేటాయించాలని కోరారు.

## ఘనంగా స్వరమాధురి సంగీత విభావరి

విశాలాంధ్ర–గుంటూరు వైద్యం : స్వరమాధురి వ్యవస్థాపకులు, ప్రముఖ సింగర్ శెట్టి థామస్ ఆధ్వర్యంలో గుంటూరులోని అన్నదాన సమాజ ఆడిటోరియంలో నిర్వహించిన సంగీత విభావరి ఆసాంతం ప్రేక్షకులను ఆకట్టుకుంది. తన గాత్రామృతంతో శెట్టి థామస్ పలు అలనాటి ఆణిముత్యాలు ఆలపించారు. అనేక పద్యాలను పాడి ప్రేక్షకులను ఆనంద పరవశుల్ని చేశారు. అనంతరం ముఖ్య అతిథులుగా విచ్చేసిన అఖిల భారత పంచాయతీ పరిషత్ (ఢిల్లీ)జాతీయ ఉపాధ్యక్షులు, అమరావతి అభివృద్ధి కమిటీ చైర్మన్ డాక్టర్ జాస్తి వీరాంజనేయులు మాట్లాడుతూ స్వరమాధురి వ్యవస్థాపకులు శెట్టి థామస్ గాత్రం ఘంటసాల గాత్రం లాగా ప్రేక్షకులను మైమరిపించిందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో గుంటూరు అన్నదాన సమాజ మాజీ చైర్మన్, జనసేన పార్టీ సీనియర్ నాయకులు మిరియాల గోపి కుమార్, మిరియాల ప్రసాదరావు, తూములూరి రాజేంద్రప్రసాద్, వెంకటస్వామి, శెట్టి సాంబయ్య, అన్నం రమేష్, కంబాల బాబురావు, జమదగ్ని, తదితరులు పాల్గొన్నారు.

## ఎంఎస్ ఎంట్రన్స్‌లో ఆల్ ఇండియా 77వ ర్యాంక్ సాధించిన కిరణ్

విశాలాంధ్ర–పెదకాకాని : గ్రామానికి చెందిన బి.ఫార్మసీ విద్యార్థి ఎం.కిరణ్ కుమార్, ఎంఎస్ (ఎంఫామ్) ఎంట్రన్స్ ఎగ్జామ్ ఆల్ ఇండియాలో 77వ ర్యాంక్ సాధించాడు. ఎన్ఐపిఈఆర్ ఏఈఈ–2025 సెంట్రల్ యూనివర్సిటీలో ఎంఎస్(ఎంఫార్మసీ) ఎంబీఏ 2 సంవత్సరాల కోర్స్ ప్రవేశం కోసం కిరణ్ కుమార్ పరీక్షలకు హాజరయ్యారు. శనివారం వెలువడిన ఫలితాలలో మంచి ప్రతిభ కనబరిచి కనబరిచాడు. అదేవిధంగా మరొక ఎంట్రెన్స్ ఎగ్జామ్ మాస్టర్స్ (ఎంటెక్)లో ప్రవేశం కోసం హాజరైన పరీక్షలలో ఆల్ ఇండియాలో 60వ ర్యాంకులో నిలిచాడు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ చిన్ననాటి నుంచి చదువులో మంచి ప్రతిభను కనబ రుస్తూ, టెన్త్ క్లాస్‌లో పెదకాకాని హైస్కూల్‌కి కూడా మంచి పేరు తెచ్చాడని అన్నారు. తను ఉన్నత చదువులు కొనసాగిస్తూ, మంచి ప్రతిభను కనబరుస్తున్నాడని స్థానిక నాయకులు, మాజీ ఎంపీటీసీ సభ్యులు కుక్కల వెంకటేశ్వర్లు, పెదకాకాని వార్డు మెంబర్లు గోపిగౌడ్, గౌడ సంఘం నేతలు మురళి గౌడ్ జగదీష్ కుమార్(చిన్ని), బొర్రా గుడారంకయ్య, దొంత సురేష్, రాష్ట్ర బీసీ సంఘం నాయకులు శొంఠి నాగరాజు, కేసన శంకర్రావు, కుక్కల రాంప్రసాద్, నాగిడి సాంబశివరావు, మొర్ల వెంకట కృష్ణ(అడ్వకేట్), కాపు సంఘం నేతలు తన్నీరు శివ నాగరాజు, కొమ్మ వాసులు కిరణ్ కుమార్ చదువుతున్న చేబ్రోలు హనుమయ్య కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.విద్యాధర అభినందనలు తెలియజేశారు. భవిష్యత్తులో కిరణ్ కుమార్ గొప్ప స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు.

## కాంగ్రెస్ తాడేపల్లి పట్టణ, రూరల్ అధ్యక్షులుగా శామ్యూల్, సుభాని

విశాలాంధ్ర–తాడేపల్లి : ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలా రెడ్డి ఆదేశాల మేరకు మంగళగిరి నియోజకవర్గం నుంచి తాడేపల్లి పట్టణ అధ్యక్షులుగా దర్శనపు శామ్యూల్, తాడేపల్లి మండల రూరల్ అధ్యక్షులుగా షేక్ సుభాని, మంగళగిరి మండల అధ్యక్షులుగా కొప్పాకుల కృష్ణారావును నియమించారు. ఈ సందర్భంగా మంగళగిరి తాడేపల్లి కార్పొరేషన్ పరిధిలోని తాడేపల్లి బైపాస్ రోడ్‌లోని షేక్ సలీం కార్యాలయంలో నూతనంగా నియమించిన అధ్యక్షులకు నియామక పత్రాలను అందజేశారు. సలీం మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు షర్మిల రెడ్డి, జిల్లా అధ్యక్షులు చిలకా విజయ్ కుమార్ ఆదేశాల మేరకు నూతన కమిటీలను ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు. అఖిల భారత కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే, సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, రాష్ట్ర అధ్యక్షురాలు షర్మిళ రెడ్డి నాయకత్వాన్ని బలంగా ప్రజలల్లోకి తీసుకువెళ్లాలని పిలుపునిచ్చారు. రానున్న 2029 ఎన్నికల్లో కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి కృషి చేయాలని అన్నారు. రాహుల్ గాంధీని ప్రధానమంత్రిగా చేయడానికి ఇప్పటి నుంచే పార్టీని మరింత బలోపేతం చేసుకుంటూ ముందుకు వెళ్లాలని పిలుపునిచ్చారు. 2029 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం

## నిత్యావసర సరుకులు పంపిణీ

విశాలాంధ్ర – బొల్లాపల్లి : పలుకూరు రామాపురం గ్రామంలో యంగ్ స్టార్స్ హెల్పింగ్ హాట్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిరుపేద మైనారిటీ కుటుంబాలకు నెలకు సరిపడా రైస్ బ్యాగ్‌తో కూడిన నిత్యావసర సరుకులు ఆదివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు పమిడిపల్లి అనిల్ మాట్లాడుతూ పేద మైనార్టీ కుటుంబాలకు సేవలందించటం చాలా ఆనందాన్ని ఇచ్చిందని, ఇలాంటి మరెన్నో మంచి కార్యక్రమాలు చేయుటకు మా ఫౌండేషన్ ఎప్పుడు సిద్ధంగా ఉంటుందని తెలియజేశారు. కార్యక్రమంలో ఫౌండేషన్ వైస్ ప్రెసిడెంట్ పెనుమాల వెంకటేశ్వర్లు, సెక్రటరీ రాహుల్ నాయక్, జాయింట్ సెక్రటరీ మనోహర్ బాబు, ట్రెజరర్ విజయబాబు, సభ్యులు పెనుమాల వెంకటరావు, అంబటి అంకారావు, పెండెం రత్నరాజు, ధూళిపాళ్ల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## బాసట ఆధ్వర్యంలో వైద్య శిబిరం

విశాలాంధ్ర– యడ్లపాడు: స్థానిక సామాజిక సంస్థ బాసట సంస్థ ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత మెడికల్ క్యాంపు నిర్వహించారు. లింగారావుపాలెం గ్రామానికి చెందిన ఆలోకం వెంకాయమ్మ జ్ఞాపకార్థం భర్త ఆలోకం పెద్దబ్బయ్య, కుమారుడు ఆలోకం సురేష్, అల్లుడు వద్దే సురేష ఆర్థిక సహకారంతో క్యాంపు నిర్వహించారు. ఆలోకం పెద్దబ్బయ్య బాసట నిర్వహిస్తున్న కార్యక్రమాల్ని ప్రోత్సహించే భాగంగా బాసట సంస్థకు లక్ష రూపాయలు విరాళంగా అందజేశారు. కంటి పరీక్షల్లో మొత్తం 350 మంది పాల్గొన్నారు. 100 మంది గుండె పరీక్షలు, 200 మంది మూత్రపిండాల పరీక్షలు చేయించుకున్నారు. సుదర్శన్ కంటి ఆసుపత్రి వారు 300 మందికి కంటి పరీక్షలు నిర్వహించి 90 మందికి ఉచితంగా క్యాట్రాక్ చికిత్స కాంట్రాక్ట్ చికిత్స చేయుటకు నిర్ణయించారు. కార్యక్రమంలో బాసట గౌరవ సలహాదారులు నంబూరు నరసింహారావు, బాసట అధ్యక్షులు నూతలపాటి కాళిదాసు, ప్రధాన కార్యదర్శి సామినేని శ్రీనివాస్, కోశాధికారి కేతా రామబ్రహ్మం, సహాయ కార్యదర్శి ముత్తువరపు రవీంద్రబాబు, ఉపాధ్యక్షులు రావూరి సుమన్, విద్యార్థులు పాల్గొన్నారు.

## నదిలో గుర్తు తెలియని మృతదేహం

విశాలాంధ్ర– నూజెండ్ల: మండలంలోని త్రిపురాపురం గ్రామం వద్ద గల గుండ్లకమ్మ నది లో కుళ్లిపోయిన స్థితి లో మృతదేహం లభించింది. స్థానికుల ద్వారా ఆదివారం సమాచారం అందుకున్న ఐనవోలు ఎస్ఐ బీవీ కృష్ణారావు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించి, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహం కుళ్ళిన స్థితి లో ఉండడం వలన గుర్తు పట్టకుండా ఐపోయింది. మృతుడు ఎవరనేది పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

### సీఎంఆర్ఎఫ్ పంపిణీలో రాష్ట్రంలో టాప్-3లో

## వినుకొండ నియోజకవర్గం: జీవీ

విశాలాంధ్ర-వినుకొండ: ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా బాధితుల్ని ఆదుకుంటున్న జాబితాలో వినుకొండ నియోజకవర్గం రాష్ట్రంలోనే టాప్-3లో నిలుస్తోందని ప్రభుత్వ చీఫ్ విప్, స్థానిక ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు అన్నారు. గడిచిన ఏడాదిలోనే నియోజకవర్గ వ్యాప్తంగా 556 మంది బాధితులకు 3 కోట్ల 86 లక్షలు సీఎంఆర్ఎఫ్ ద్వారా సహాయం అందించడం ఒక రికార్డు అన్న ఆయన అందుకు సీఎం చంద్రబాబుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఇలా సీఎంఆర్ఎఫ్ ద్వారా సాయం అందుకున్న ప్రతిఒక్కరు ఆరోగ్యం బాగుపడాలని, ఆ కుటుంబాలు ఆనందంగా ఉండాలన్నదే తమ ఆకాంక్షగా పేర్కొన్నారు. వినుకొండలోని తన కార్యాలయంలో ఆదివారం సీఎం సహాయ నిధి చెక్కులు పంపిణీ చేశారు. 43 మంది లబ్ధిదారులకు రూ.55.62 లక్షల విలువైన చెక్కులు అందించారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబాలు జీవీ ఆంజనేయులు, సీఎం నారా చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గతంలో ఎప్పుడూ ఈ విధంగా సీఎం ఆర్ఎఫ్ చెక్కులు ఇచ్చింది లేదన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో, సీఎంఆర్ఎఫ్‌ను మరింత బలోపేతం చేసి పారదర్శకంగా, సమర్థంగా అర్హులైన వారికే చెక్కులు అందిస్తున్నామని, ప్రతి రూపాయి సరైన వ్యక్తికి చేరేలా మా ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఎన్టీఆర్ వైద్య సేవ ద్వారా ఉచిత ఆపరేషన్లు చేయించడంతో పాటు ఆరోగ్యశ్రీ పరిధిలోకి రానివి, అదనంగా అయ్యే ఖర్చుల కోసం సీఎం ఆర్ఎఫ్ ద్వారా సాయం అందిస్తున్నామని తెలిపారు. ఆర్థికంగా ఎన్ని ఇబ్బందులు ఉన్నా ప్రధానమంత్రి మోదీ సహకారంతో సీఎం చంద్రబాబు రాష్ట్రాన్ని సర్వశక్తులు ఒడ్డి అభివృద్ధి చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో జీడీసీసీబీ ఛైర్మన్ మక్కెన మల్లికార్జున రావు సహ పలువురు స్థానిక నాయకులు కూడా పాల్గొన్నారు.

## పర్యావరణ సైక్లిస్ట్‌కు జీవీ సాయం

విశాలాంధ్ర – వినుకొండ : పర్యావరణ పరిరక్షణే ధ్యేయంగా సైకిల్‌పై ప్రపంచ పర్యటన చేస్తున్న తమిళనాడుకు చెందిన సైక్లిస్ట్ ముత్తు సెల్వన్‌కు రూ.10 వేల ఆర్థిక సాయం ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు అందించారు. పర్యావరణం కోసం కృషి చేస్తున్న ఇలాంటి వ్యక్తులు సమాజానికి, మరీ ముఖ్యంగా యువతకు ఎంతో ఆదర్శమన్నారు. కోయంబత్తూరు నుంచి మొదలు పెట్టిన తన యాత్రలో భాగంగా ఆదివారం వినుకొండకు చేరుకున్నారు. ముత్తుసెల్వన్ మాట్లాడుతూ.. గిన్నీస్ రికార్డు సాధన కోసం 1,111 రోజుల పాటు 5 దేశాల్లో 34,300 కి.మీ యాత్ర సాగిస్తున్నట్లు చెప్పారు. సైకిల్ చుట్టూ పర్యటన వివరాలు తెలిపే బోర్డులు, జాతీయ జెండా ఏర్పాటు చేశారు.

## కార్యకర్త సంక్షేమమే ధ్యేయం : ఎమ్మెల్యే

విశాలాంధ్ర-గురజాల: పార్టీ జెండా మోసే కార్యకర్త గురించి, కార్యకర్త కుటుంబ సంక్షేమ గురించి ఆలోచించే ఏకైక పార్టీ తెలుగుదేశం పార్టీ అని ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు తెలిపారు. ఆదివారం గురజాల మండలం పులిపాడు గ్రామంలో ఎమ్మెల్యే యరపతినేని పర్యటించారు. గ్రామంలో ప్రమాదంలో మరణించిన టిడిపి కార్యకర్త ఒర్సు సాంబశివరావు కుటుంబ సభ్యులను పరామర్శించారు. పార్టీ ఇన్సూరెన్స్ ద్వారా వచ్చిన 5 లక్షల ఇన్సూరెన్స్ చెక్కును కుటుంబ సభ్యులకు అందజేశారు. గ్రామంలో ఇటీవల మరణించిన నాదెండ్ల పెద పుల్లయ్య చిత్రపటానికి నివాళులర్పించి దశదినకర్మలో పాల్గొన్నారు. అలానే ఆకస్మికంగా మృతి చెందిన గ్రామ పురోహితుడు పిన్నెల్లి దుర్గాప్రసాద్ శర్మ చిత్రపటానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. మండలంలోని తేలుకుట్ల గ్రామంలో మరణించిన బాపనపల్లి లింగయ్య పెద్దకర్మలో ఎమ్మెల్యే యరపతినేని పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నాగార్జునసాగర్ కుడి కాలువ ప్రాజెక్టు ఛైర్మన్ పులుకూరి కాంతారావు, టిడిపి పార్టీ మండల అధ్యక్షుడు జమ్మి గుంపుల లక్ష్మీనారాయణ, గురజాల సామాజిక ఆరోగ్య కేంద్రం కమిటీ ఛైర్మన్ పాతూరి రామకృష్ణ, పార్టీ మాజీ అధ్యక్షుడు మద్దినేని లక్ష్మీనారాయణ, జమ్మి గుంపుల అప్పారావు, గ్రామ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ

విశాలాంధ్ర– పిడుగురాళ్ల: పట్టణ టీడీపీ కార్యాలయంలో లబ్ధిదారులకు సీఎం సహాయ నిధి చెక్కులను ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు పంపిణీ చేశారు. నియోజకవర్గంలో వివిధ అనారోగ్య కారణాలతో బాధపడుతూ హాస్పటల్లో చికిత్స చేయించుకుని ఆర్థిక స్తోమత లేక చికిత్స చేయించుకోలేని వారికి సిఎం సహాయ నిధి ఎంతో తోడ్పాటు ఇస్తుందని అన్నారు. ప్రజలకు బాసటగా సిఎం సహాయ నిధి ద్వారా 32 మంది లబ్దిదారులకు రూ.2157764 విలువైన చెక్కులను ఎమ్మెల్యే అందజేశారు. కార్యక్రమంలో పట్టణ, మండల పార్టీ అధ్యక్షులు పాండురంగ శ్రీను, గండికోట వెంకటేశ్వర్లు, పిల్లి చెన్నారావు, కనిగిరి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## కళాశాల భూమిని కాపాడాలి

విశాలాంధ్ర-వినుకొండ: శ్రీమతి గంగినేని కళ్యాణి ప్రభుత్వ డిగ్రీ కళాశాల భూమిని కాపాడాలని కోరుతూ ఆదివారం కళాశాల ఆవరణలో పూర్వ విద్యార్థుల సమావేశం కుందా శివకుమార్ అధ్యక్షతన జరిగింది. కళాశాల భూమి పరిరక్షణ సమితి నాయకులు మహంకాళి సుబ్బారావు, రెడ్డి బోయిన సాగర్, రాజేష్, ఆదిత్య, షేక్ మస్తాన్ వలి, శాలెం రాజు, కళ్యాణ్ మాట్లాడుతూ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటుకు అప్పటి ప్రభుత్వం 21.15 ఎకరాలు భూమిని కేటాయించారు. కాలక్రమేణ డిగ్రీ కళాశాలకు విద్యార్థుల భవిష్యత్తు, భావితరాల భవిష్యత్తు కోసం ఆనాడు పాలకులు, ప్రభుత్వం కలిసి 17 ఎకరాల 45 సెంట్లు భూమిని డిగ్రీ కళాశాలకు కేటాయించారు. ఇప్పుడు డిగ్రీ కళాశాల భూములు కోట్ల రూపాయలు పలకడంతో ఆనాడు భూములు ఇచ్చిన వారసులు మా భూమిని మాకు ఇవ్వండి అని అడుగుతున్నారు.

గత 10 సంవత్సరాలుగా డిగ్రీ కళాశాల భూములు కాపాడాలని విద్యార్థులు, విద్యార్థి సంఘాలు పెద్ద ఎత్తున ఆందోళనలు, పోరాటాలు చేసిన రెవెన్యూ అధికారులు చోద్యం చూస్తూ కాలయాపన చేస్తున్నారు. భావితరాల వారికి ఉపయోగపడే విధంగా భూమిని కాపాడు కుంటామని ఇప్పటికైనా ప్రభుత్వం, రెవెన్యూ అధికారులు డిగ్రీ కళాశాల భూమిని కాపాడాలని విజ్ఞప్తి చేస్తున్నాం.

## మెడికల్ కాలేజీ, ఆస్పత్రిని ప్రారంభించవచ్చు

విశాలాంధ్ర-పిడుగురాళ్ల: ప్రభుత్వ వైఎస్సార్ మెడికల్ కాలేజీ పనులపై వాస్తవ పరిస్థితిని ప్రజలకు తెలియజేయడం తమ బాధ్యత అని వైసీపీ వైద్య విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి డా.చింతలపూడి అశోక్ కుమార్ తెలిపారు. పట్టణంలో ఆదివారం నిర్వహించిన సమావేశంలో వివరాలను వెల్లడించారు. 90 శాతం ఆసుపత్రి నిర్మాణం పూర్తయిందని 200 పడకలకు సరిపడా వైద్య సేవలు అందించేందుకు సిద్ధంగా ఉన్నా దానిని వదిలేసి కాలేజీ పనులపై ప్రశ్నిస్తున్నారని పేర్కొనటం విడ్డూరంగా ఉందని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో 70 నుంచి 80 శాతం వరకు పనులు పూర్తయినట్లు కాలేజీ వైపు పనులు జరగాల్సి ఉందని అంగీకరించారు. ముందుగా ఆసుపత్రి నిర్వహణ జరుగుతుంటేనే కాలేజీ ప్రారంభానికి అనువైన పరిస్థితి ఉంటుందని గుర్తు చేశారు. కాలేజీ పూర్తయితే పలనాడులోని 20 మండలాలకు ప్రాణవాయువులా ఉంటుందని, స్థానికంగా ఉద్యోగ అవకాశాలతో పాటు ప్రాంతాభివృద్ధి జరుగుతుందని తెలిపారు. ఈ మేరకు అక్కడ జరుగుతున్న పనులు 80 శాతం వరకు జరిగావని వివరిస్తుంటే స్థానిక ఎమ్మెల్యే దానిపై సరైన సమాధానం ఇవ్వలేదన్నారు. పిడుగురాళ్లలో 70 ఏళ్లుగా మంచినీళ్లు తాగలేదా, 8 మంది చిన్నారులు గుంతల్లో పడి చనిపోయారని, టిడ్కో ఇళ్ళు గురించి ఎమ్మెల్యే రాజకీయంగా మాట్లాడటాన్ని తప్పుపట్టారు. ఏడాదిగా అధికారంలో ఉన్న వాళ్లు ఎందుకు చర్యలకు తీసుకోలేదని అశోక్ కుమార్ ప్రశ్నించారు. గుంతల్లో పడి చిన్నారులు మృతి చెందడం బాధాకరమన్నారు. టిడ్కో ఇళ్లలో లబ్ధిదారుల్లో ఎంత మంది అనర్హులు ఉన్నారో త్వరలో వివరాలు వెల్లడిస్తామన్నారు. ప్రభుత్వ మెడికల్ కాలేజీని త్వరగా పూర్తి చేయాలని ప్రజల తరపున కోరుతున్నామన్నారు. లేదంటే మాజీ ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డి, తాను కలిసి కాలేజీ కోసం ప్రభుత్వం మెడలు వంచైనా పూర్తి చేయించేదుకు అవసరమైన పోరాటం చేస్తామని అశోక్ కుమార్ తెలిపారు.

## దేవాలయ పునర్నిర్మాణానికి ప్రభుత్వం నిధులు మంజూరు చేయాలి

విశాలాంధ్ర–సత్తెనపల్లి : రహదారి నిర్మాణంలో కోల్పోతున్న బ్రహ్మంగారి దేవాలయ పునర్నిర్మాణానికి ప్రభుత్వం నిధులు మంజూరు చేయాలని సత్తెనపల్లి నియోజకవర్గ విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు చింతాడ రమేష్ కోరారు. ఆదివారం రాజుపాలెం మండలం అనుపాలెం గ్రామంలో బ్రహ్మంగారి దేవాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 40 సంవత్సరాలుగా గ్రామ ప్రజల భక్తుల విశ్వాసాలతో దేదీప్యమానంగా విరాజిల్లుతున్న వీరబ్రహ్మేంద్రస్వామి వారి దేవాలయం పేరేచర్ల కొండమోడు రహదారి విస్తరణలో భాగంగా దేవాలయం పూర్తిగా కోల్పోతుందన్నారు. దాతల సహకారంతో 10 సెంట్లు స్థలంతో నిర్మించబడిన బ్రహ్మంగారి దేవాలయంలో గత ఐదు సంవత్సరాల క్రితం గ్రామస్తులు భక్తుల వితరణతో సుమారు రూ.50 లక్షలు పైగా వెచ్చించి మండప నిర్మాణం చేశారన్నారు. స్థానిక శాసనసభ్యులు కన్నా లక్ష్మీనారాయణ బ్రహ్మంగారి దేవాలయం పునర్నిర్మాణానికి ప్రభుత్వం నుంచి పార్లమెంటు సభ్యుల నిధుల నుంచి రూ.1.50 కోట్లు నిధులు మంజూరు చేయించాలని ఆయన కోరారు. సత్తెనపల్లి నియోజకవర్గ విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో శాసనసభ్యులు కన్నాకు వినతిపత్రం అందించినట్లు ఆయన తెలిపారు. సమావేశంలో నియోజకవర్గ కార్యదర్శి రంగు నాగభూషణం, నియోజకవర్గ గౌరవ అధ్యక్షులు కోటగిరి పోతులూరయ్య, శ్రీనివాసరెడ్డి, బండికోటి నాగిరెడ్డి, తోట రఘునాధరావు, రాయ చంద్రశేఖర్ రెడ్డి, బెల్లంకొండ బ్రహ్మం, వీర్ల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలి

**విశాలాంధ్ర-తాడేపల్లి :** తాడేపల్లిలో ఏఐటీయూసీ, సీఐటీయూ, వైఎస్సార్‌టీయూ, ఐఎన్‌టీయూసీ, ఏఐఎఫ్‌టీయూ, ఐఎఫ్‌టియూ, కార్మిక సంఘాల ఆధ్వర్యంలో సీఐటీయూ నాయకులు బూరుగ వెంకటేశ్వర్లు అధ్యక్షతన ఆదివారం రౌండ్ టేబుల్ సమావేశం ఆదివారం జరిగింది. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్లను తీసుకొచ్చి కార్మిక చట్టాలను నీరుగారిస్తుందని విమర్శించారు. ఔట్ సోర్సింగ్ కార్మికులందరికీ కనీస వేతనాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. జులై 9వ తేదీన జరగబోయే సార్వత్రిక సమ్మెలో తాడేపల్లి మండలంలోని కార్మికవర్గం పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. జులై 9 జరగబోయే సమ్మెకు మండలంలోని అన్ని పరిశ్రమల కార్మికులను సమ్మెలో పాల్గొనే విధంగా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ రాష్ట్ర కమిటీ సభ్యులు వై.నేతాజీ, ఏఐటీయూసీ నాయకులు తుడిమెల్ల వెంకటయ్య, సీఐటీయూ తాడేపల్లి పట్టణ కార్యదర్శి వేముల దుర్గారావు, ఐఎన్‌టీయూసీ నాయకులు దర్శనపు శామ్యూల్, ఏసిసి యూనియన్ నాయకులు కూరపాటి స్టీవెన్, వైఎస్సార్‌టీయూ నాయకులు శ్రీనివాసరాజు, ఏఐఎఫ్‌టీయూ నాయకులు కోటయ్య, సూర్యప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## 25న వైఎస్ షర్మిల గుంటూరు రాక

**విశాలాంధ్ర-గుంటూరు :** రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలా రెడ్డి ఈ నెల 25న గుంటూరుకు రానున్నట్లు ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు చిలకా విజయ్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో జరిగే జిల్లా కర్యకర్తల విస్తృత స్థాయి సమీక్ష సమావేశంలో ఆమె పాల్గొననున్నట్లు వెల్లడించారు. జిల్లాలో పార్టీ బలోపేతంతో పాటు అధికార, ప్రతిపక్షాల కుట్రలను సమర్ధవంతంగా ఎదుర్కొని ప్రజల్లో బలమైన పార్టీగా కాంగ్రెస్ పార్టీ ఎలా ఎదగాలో

దిశానిర్దేశం చేస్తారని తెలిపారు. ఈ విస్తృత స్థాయి సమావేశానికి ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల కోఆర్డినేటర్లు, మండలాధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# సమస్యలు పరిష్కరిస్తేనే భూములు ఇస్తాం: రైతులు

**విశాలాంధ్ర-తాడికొండ :** తమ సమస్యలను పరిష్కరిస్తేనే రాజధాని నిర్మాణానికి భూములు ఇస్తామని రైతులు స్పష్టం చేశారు. భూ సమీకరణ కార్యక్రమంలో భాగంగా ఆదివారం స్థానిక శాసనసభ్యులు తెనాలి శ్రావణ్ కుమార్ మోతడక, లచ్చన్నగుడిపూడి, ముక్కామల గ్రామాలలో రైతులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు రైతులు తమ అభిప్రాయాలను తెలియజేశారు. అసలు భూ సమీకరణ ఏ ఏ గ్రామాలలో అవసరం ఉంది, భూములిస్తే తమకు రిటర్నబుల్ ప్లాట్లు రహదారి వెంట ఇస్తారా, కౌలు పరిహారం ఎకరాకు రూ.40 వేలు చెల్లించాలని డిమాండ్ చేశారు. అలాగే రెవెన్యూకి సంబంధించి అనేక సమస్యలు ఉన్నాయని వాటిని పరిష్కరించకుండా భూ సమీకరణకు ఎలా వెళతారంటూ నిలదీశారు. అలాగే గత మూడు మాసాల క్రితం మా

గ్రామంలో రాజధాని నిర్మాణానికి భూములు తీసుకుంటామని ప్రభుత్వం ప్రకటన చేసింది. నేటికీ అది కార్యరూపం దాల్చలేదు. గతంలో మా గ్రామ పరిసర ప్రాంతాలలో ఎకరం రూ.కోటిన్నర ఉంది భూ సమీకరణ ప్రకటించడంతో తమ ఎకరా భూమిని రూ.70 లక్షలకు అడుగుతున్నారు, నాకు రూ.50 లక్షలు అప్పు ఉంది మా తమ్ముడికి రూ.కోటి అప్పు ఉంది మా సమస్యను ఎవరు పరిష్కరిస్తారంటూ ముక్కామల గ్రామానికి చెందిన దానబోయిన శ్రీనివాసరావు ప్రశ్నించారు. భూ సమీకరణ ప్రకటన రావడంతో భూములు కొనుగోలు చేయడానికి వ్యాపారులు ఎవరు ముందుకు రావడం లేదని తాము అప్పుల నుంచి ఎలా బయటపడతామని శ్రీనివాసరావు వాపోయారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. రాజధాని పరిసర ప్రాంతాలలోకి జాతీయ, అంతర్జాతీయ సంస్థలు వస్తున్నాయని తెలిపారు. ఇప్పటికే 133 సంస్థలకు భూములు ఇవ్వటం జరిగిందన్నారు. కొన్ని చోట్ల పనులు ప్రారంభం అయ్యాయని, మరికొన్నిచోట్ల పనులు ప్రారంభం కావలసి ఉందన్నారు. అంతర్జాతీయ సంస్థలు వస్తున్న నేపథ్యంలో ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టు సైతం మన పరిసరాలలో వచ్చే అవకాశం ఉందని స్పష్టం చేశారు. రైతుల సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. ఏ గ్రామాన్ని కూడా తొలగించబోమని హామీ ఇచ్చారు. మరో వారం రోజుల్లో భూ సమీకరణపై స్పష్టత ఇస్తానని తెలియజేశారు. ఆర్డిఓ ఎం.శ్రీనివాస రావు, తహశీల్దార్ మెహర్ కుమార్, ప్రజాప్రతినిధులు, రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఘనంగా ముగిసిన 'ఐఎస్‌హెచ్‌ఏ జాతీయ సదస్సు'

**విశాలాంధ్ర-గుంటూరు వైద్యం :** స్థానిక వింజనంపాడులోని కెకెఆర్ అండ్ కెఎస్ఆర్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (కిట్స్) కాలేజీ నందు రెండు రోజులు పాటు జరిగిన 'ఐఎస్‌హెచ్‌ఏ జాతీయ సదస్సు' ఆంధ్రప్రదేశ్ ఆడియాలజిస్ట్స్ అండ్ స్పీచ్ లాంగ్వేజ్ పెథాలజిస్ట్స్ అసోసియేషన్ (ఐఎస్‌హెచ్‌ఏ)వ్యవస్థాపకులు, అధ్యక్షులు ఆర్.శిరీష ఆధ్వర్యంలో ఘనంగా ముగిశాయి. ఈ సదస్సుకు ఇండియన్ స్ట్రోక్ అసోసియేషన్ అధ్యక్షురాలు, లలితా సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ డైరెక్టర్ డాక్టర్ పి.విజయ, జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ రమణ యశస్వి ముఖ్య అతిధులుగా హాజరై ప్రసంగించారు. అలాగే దేశ విదేశల నుంచి ప్రతిష్టాత్మకమైన స్పీకర్లు పాల్గొన్నారు. భారతదేశంలోని వివిధ రాష్ట్రాల నుంచి ప్రతినిధులు భారీ సంఖ్యలో హాజరైయ్యారు. ఈ సందర్భంగా ఐఎస్‌హెచ్‌ఏ వ్యవస్థాపకులు, అధ్యక్షులు ఆర్.శిరీష మాట్లాడుతూ ఈ సదస్సు దేశ వ్యాప్తంగా వివిధ ప్రాంతాల మధ్య జ్ఞాన పరస్పర మార్పిడి కోసం ఓ గొప్ప వేదికగా నిలుస్తోందన్నారు. 'ఎంబ్రేసింగ్ డైవర్సిటీ అడ్వాన్సింగ్ ఇన్‌క్లూజీవ్ ప్రాక్టీస్ ఇన్ ది ఫీల్డ్ ఆఫ్ ఆడియాలజీ లయద స్పీచ్ లాంగ్వేజ్ పెథాలజీ' అనేది ఈ సదస్సు థీమ్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో కిట్స్ కాలేజీ చైర్మన్ కోయ సుబ్బారావు, ఏవైజెఎన్ఐఎస్‌హెచ్‌డీ అసిస్టెంట్ డైరెక్టర్ బి.శ్రీనివాసరావు, అపర్ణ, అసోసియేషన్ ఆర్గనైజింగ్ సెక్రటరీ పి.లావణ్య, ఆర్గనైజింగ్ ట్రెజరర్ సీహెచ్.సుజిత, అసోసియేషన్ ప్రెసిడెంట్ టి.హరికృష్ణ, సెక్రటరీ పి.గోపి తదితరులు పాల్గొన్నారు.
పాల్గొన్నారు. పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## నేడు శ్రీ మహంకాళి అమ్మవారి హుండీ లెక్కింపు.

**విశాలాంధ్ర-దుగ్గిరాల :** మండల పరిధిలోని కంఠం రాజు కొండూరు గ్రామములో వేంచేసి యున్న శ్రీ మహంకాళీ అమ్మ వారి దేవస్థానమును నందు భక్తులు సమర్పించిన కానుకలను సోమవారం ఉదయం 10 గంటల నుండి లెక్కిస్తారని ఆలయ కార్యనిర్వహణ అధికారి తెలిపారు. భక్తులు,ప్రజలు పాల్గొనవచ్చునని తెలియజేశారు.

## నేడు ఉద్యమాల ఆవశ్యకత అధికం

**విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ :** యాభై ఏళ్ల నాడు దేశంలో ఉన్న పరిస్థితి కన్నా ఇప్పుడు ఉద్య మాల ఆవశ్యకత ఎక్కువగా ఉందని పూర్వ విప్లవ విద్యార్థి వేదిక రాష్ట్ర కన్వీనర్ భరద్వాజ పేర్కొ న్నారు. ఆదివారం స్థానిక ఎన్‌జీఓ హోమ్‌లో యాభై ఏళ్ల విప్లవ విద్యార్థి ఉద్యమ ప్రస్థానం సదస్సు నిర్వహించారు. సభకు నవజ్యోతి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కన్వీనర్ భరద్వాజ మాట్లా డుతూ మావోయిస్టులు శాంతి చర్చలకు ముందుకు వచ్చినా కేంద్రం వారిని అంతం చేయడమే లక్ష్యం గా పెట్టుకుందన్నారు. గతంలో అనేక సాయుధ సంస్థ లతో చర్చలు జరిపిన చరిత్ర ప్రభుత్వాలకు ఉందని గుర్తుచేశారు. వైఎస్ ప్రభుత్వం మావోయిస్టులతో జరిపిన చర్చలే కాదు ఎల్‌టీటీఈతో పాటు అనేక వేర్పాటు ఉద్యమాలు నిర్వహించిన సంస్థలతో చర్చలు జరిపిన ప్రభుత్వం ఇప్పుడు నో చెప్పడానికి కారణం కార్పొరేట్ సంస్థల నుంచి వస్తున్న ఒత్తిడి మాత్రమేనని అన్నారు. వీక్షణం పత్రిక సంపాదకులు వేణుగోపాల్, విరసం నాయకులు సీఎస్ఆర్ ప్రసాద్, దేశభక్త ప్రజాతంత్ర ఉద్యమం నాయకులు వెంకటేశ్వర రావు, డాక్టర్ అలా వెంకటేశ్వర్లు ప్రసంగించారు. మధ్యాహ్నం జరిగిన సెషన్‌కు న్యాయవాది సురేష్ అధ్యక్షత వహించగా పౌర హక్కుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు చిలుకా చంద్రశేఖర్ ప్రసంగించారు. ఈ సందర్భంగా జన నాట్య మండలి కళాకారులు ఆలపించిన విప్లవ గీతాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో విరసం రాష్ట్ర కార్యదర్శి రివేరా, కార్యవర్గ సభ్యుడు పాణి తదితరులు పాల్గొన్నారు.

## నియోజకవర్గంలో ఎమ్మెల్యే పర్యటన

**విశాలాంధ్ర-గురజాల:** స్థానిక శాసనసభ్యుడు యరపతినేని శ్రీనివాసరావు ఆదివారం నియోజక వర్గంలో సుడిగాలి పర్యటన చేశారు. పలు అభివృద్ధి పనులకు శంఖుస్థాపనలు, చెక్కు పంపిణీ, శుభకార్యాలు, దశదిన కార్యక్రమాలు, మృతుల కుటుంబల పరామర్శ ఇలా పలు కార్యక్రమాలలో పాల్గొన్నారు. గురజాల మాజీ సర్పంచ్, టిడిపి సీనియర్ నాయకుడు గడిపూడి పెద్ద చెన్నయ్య ఆరోగ్య పరిస్థితి తెలుసుకుని పరామర్శించారు. ఇటీవల విదేశాలలో మరణించిన నల్లా నవీన్ చిత్ర పటానికి నివాళులర్పించారు. స్థానిక సీతారామ టాకీస్ వెనుక ఉన్న టిడిపి ముస్లిం నాయకుడు జుజ్జూరి మహబూబ్ బాషా గృహాన్ని సందర్శించి తండ్రి మౌలాలి చిత్రపటానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమాలలో నాగార్జునసాగర్ ప్రాజెక్టు కుడికాలువ చైర్మన్ పులుకూరి కాంతారావు, పార్టీ మండల అధ్యక్షుడు జమ్మి గుంపుల లక్ష్మీనారాయణ, పట్టణ అధ్యక్షుడు అడపా శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీపై చంద్రబాబు వ్యాఖ్యలను ఖండించిన బొల్లా

**విశాలాంధ్ర-వినుకొండ:** వినుకొండ వైసీపీ కార్యాలయంలో బొల్లా బ్రహ్మనాయుడు మాట్లాడుతూ సత్తెనపల్లి పర్యటనలో అక్షల పేరిట జగన్ మోహన్ రెడ్డిని ఆపే ప్రయత్నం చేశారని, మరణించిన వ్యక్తిపై సీఎం స్థాయి వ్యక్తి తప్పుడు ఆరోపణలు చేయడం సబబు కాదు అన్నారు. జగన్ పర్యటనలో అధికార పార్టీ ఆంక్షలను ప్రజలు లెక్క చేయలేదన్నారు. పర్యటన విజయవంతం కావడన్ని చూసి ఓర్చుకోలేక తప్పుడు ప్రచారాలు చేస్తున్నారన్నారు. పర్యటనలో అవస్థతతో ఒకరు మృతి చెందడం నిజమే, పార్టీ నేతలు అంత వెళ్ళాం, కుటుంబ సభ్యులను పరామర్శించడం జరిగిదన్నారు. జగన్ కన్వాయ్ తగిలి ఒకరు మృతిపై స్వయంగా గుంటూరు ఎస్.పి జగన్ కన్వాయ్ కాదని చెప్పారు. కూటమి అరాచకాలకు ప్రజలు భయభ్రాంతులకు గురి అవుతున్నారు. పుష్ప డైలాగ్‌తో బోర్డు ప్రచారంపై అవగాహన లేకుండా సీనియర్ నేత బుచ్చయ్య

చౌదరి చేసిన వ్యాఖ్యలు దారుణం అన్నారు. గత చంద్రబాబు పాలనలో పుష్కర్కార మరణం, ప్రతిపక్ష నేతగా ఉన్నపుడు గుంటూరులో చీరల పంపిణీలో కొందరు, కందుకూరులోను, కొంతమంది మరణించారు. ప్రజల గుండెల్లో జగన్ స్థానం మరింత పెరిగిదని, ప్రజధారణ చూసి కూటమి పార్టీల వారు తట్టుకోలేక పోతున్నారన్నారు. నేను ఏదో ప్రభుత్వ భూమి రిజిస్టర్ చేయించుకున్నానని తప్పుడు ప్రచారాలు చేస్తున్నారు. నాపై వ్యక్తి గత కక్ష సాధించడానికే ఇలా తప్పుడు ప్రచారాలు, అలాంటి తప్పు ఏదైనా నేను చేసి ఉంటే వెంటనే రిజిస్టేషన్ తొలగించండి అంతేగాని అది వదిలేసి చేతకాని వాళ్లలాగా ఇలా దొంగచాటుగా ఎవరినో అడ్డుపెట్టుకొని నా పరువు తీయాలానుకోవడం చేతకాని వారు చేసే పని, నిజం గానే నేను ప్రభుత్వ భూములను తీసుకున్నానని నిరూపిస్తే భూములు ఇచ్చేస్తా' అని వివరించారు.

యువత పోరు విజయవంతం చేయండి

కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు మేనిఫెస్టోలో చెప్పిన విధంగా విద్యార్థులకు ఫీజు రీయింబర్స్మెంట్, వసతి దీవెన పథకాల కింద ఇవ్వాల్సిన బకాయిలను, నిరుద్యోగ యువతకు నెలకు రూ.3వేల భృతి చెల్లిచాలని, నిరసనగళం తెలపడానికి వైసీపీ అధ్యక్షులు జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ఆదివారం విద్యార్థులు, నిరుద్యోగుల పక్షాన నిలుస్తూ ప్రభుత్వంపై నిరసన గళం తెలుపడానికి సోమవారం ఉదయం 10గంటలకు తలపెట్టిన యువత పోరు కార్యక్రమాన్ని విద్యార్థులతో, నిరుద్యోగులతో భారీ ర్యాలీగా వెళ్లి కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించనున్నారు. విద్యార్థులు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.


### బహిరంగ ప్రకటన

ప్రకాశం జిల్లా, కొమరోలు(మం), కొమరోలు గ్రామం, బ్రాహ్మణబజార్, డోరు.నెం.7-2రు కాపురస్తుడు ఉమ్మడి వెంకటస్వామి గారి కుమారుడు ఉమ్మడి వెంకటేశ్వర చౌదరి అనే నేను యావన్మందికీ తెలియజేయునది ఏమనగా, నాకు మరియు నా భార్య నాగ రాజ కుమారికి చెందిన గుంటూరుజిల్లా, తాడికొండ మండలం, లాం గ్రామ డి.నెం.318-1బి నందు మాకు గల యం.0.50 శెంట్లకు సంబందించిన లింకు డాక్యుమెంట్ నెం.850/1997 ది.21-06-1997 యస్.ఆర్.ఓ.తాడికొండలో రిజిష్టరు కాబడిన ఒరిజినల్ దస్తావేజును తీసుకొని ది.21-06-2025న తాడికొండ సబ్ రిజిస్ట్రారు ఆఫీసు వద్ద జిరాక్స్ కొరకు వెళుచున్నపుడు సదరు ఒరిజినల్ లింకు దస్తావేజు పోయినది. సదరు దస్తావేజు విషయమై ఎంత వెతికినను, విచారించినను దొరికియుండ లేదు. కావున సదరు లింకు దస్తావేజు ఎవరికైనా దొరికినయడల పై అడ్రస్ నందు అంద జేయగలరు. అట్లుగాక సదరు లింకు దస్తావేజును ఎవరైనా దుర్వినియోగ పరచినయెడల నేను తీసుకొను చట్ట పరమైన సివిల్ & క్రిమినల్ చర్యలకు బాధ్యులు కాగలరు.

### బహిరంగ ప్రకటన

గుంటూరు సిటీ, గోరంట్ల వెంకటేశ్వరస్వామి గుడి ఎదురు, శ్రీ శివ శంకర నిలయం, ఫ్లాట్ నెం. 502రు కాపురస్తురాలు చిలుకూరి వెంకట కృష్ణ గారి భార్య చిలుకూరి రేణుక అనే నేను యావన్మందికీ తెలియజేయునది ఏమనగా, నాకు మరియు కర్ణాటక రాష్ట్రం, బెంగుళూరు సిటీ, కాపురస్తురాలు ముప్వ నరేంద్ర గారి భార్య ముప్వ నీలిమకి చెందిన గుంటూరుజిల్లా, తాడికొండ మండలం, లాం గ్రామ డి.నెం.318-1బి నందు మాకు గల యం.0.50 శెంట్లకు సంబందించిన లింకు డాక్యుమెంట్ నెం.740/1995 ది.27-03-1995 యస్.ఆర్.ఓ. తాడికొండలో రిజిష్టరు కాబడిన ఒరిజినల్ దస్తావేజును తీసుకొని ది.21-06-2025న తాడికొండ సబ్ రిజిస్ట్రారు ఆఫీసు వద్ద జిరాక్స్ కొరకు వెళుచున్నపుడు సదరు ఒరిజినల్ లింకు దస్తావేజు పోయినది. సదరు దస్తావేజు విషయమై ఎంత వెతికినను, విచారించినను దొరికియుండ లేదు. కావున సదరు లింకు దస్తావేజు ఎవరికైనా దొరికినయడల పై అడ్రస్ నందు అంద జేయగలరు. అట్లుగాక సదరు లింకు దస్తావేజును ఎవరైనా దుర్వినియోగ పరచిన యెడల నేనుతీసుకొను చట్ట పరమైన సివిల్ & క్రిమినల్ చర్యలకు బాధ్యులు కాగలరు.

## గ్రామ సీపీఐ కార్యదర్శిగా నాగిరెడ్డి

విశాలాంధ్ర- పెదకాకాని: సీపీఐ నంబూరు గ్రామ మహా సభ ఆది వారం పార్టీ కార్యాలయంలో జరిగినది. ఈ కార్యక్ర మానికి కొల్లి రంగారెడ్డి అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా పొన్నూరు నియోజకవర్గ సీపీఐ కార్యదర్శి పుప్పాల సత్యనారాయణ మాట్లాడుతూ నంబూరులో నివాసముంటున్న అర్హులైన నిరుపేదలకు మూడు సెంట్లు స్థలాలు సాధించేందుకు పోరాటం చేయడంతో పాటు కూటమి ప్రభుత్వం ఇచ్చిన సూపర్ సిక్స్ వాగ్దానాలను నెరవేర్చే వరకు నిరంతర పోరాటం కొనసాగించాలని, తాగునీరు లభ్యత, మురుగునీరు పారుదల, రైతులకు నకిలీ విత్తనాల బెడద తదితర వాటిపై అధికారుల దృష్టికి తీసుకురావడంతో పాటు తక్షణ చర్యలు చేపట్టే విధంగా గ్రామ కమిటీ చర్యలు చేపట్టాలని పిలుపు నిచ్చారు అనంతరం మహాసభలో ఏకగ్రీవంగా కూసం నాగిరెడ్డి గ్రామ సిపిఐ కార్యదర్శిగా, ఉప కార్యదర్శిగా భీమవరపు బ్రహ్మారెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో కౌలు రైతు సంఘం కార్యదర్శి కంజుల విఠల్ రెడ్డి, సిహెచ్ పిచ్చేశ్వరరావు, నాగరాజు, ఆర్దల రామారావు, మందాల శ్రీనివాసరెడ్డి, షేక్ గౌస్, భీమవరపు వెంకటరెడ్డి, సి నాగరాజు, అన్నపురెడ్డి వెంకటరెడ్డి, బత్తుల మార్క్ తదితరులు పాల్గొన్నారు.

## చంద్రశేఖర్‌కు సీపీఐ నివాళి

విశాలాంధ్ర- మంగళగిరి : నగర పరిధిలోని ఆత్మ కూరు తెనాలి రోడ్డు అక్షయపాత్ర పక్కన గల సీతా రామ రెసిడెన్సీలో ఆదివారం ప్రముఖ న్యాయవాది, మాజీ ఏపీపీ కోసూరి చంద్రశేఖర్ దశదినకర్మకు హాజరైన సీపీఐ నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిం చారు. వారిలో సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి చిన్ని తిరుపతయ్య, సహాయ కార్యదర్శి కంచర్ల కాశయ్య, పట్టణ కార్యదర్శి అన్నవరపు ప్రభాకర్, మండల కార్యదర్శి జాలాది జాన్ బాబు, ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిల్లలమర్రి నాగేశ్వరరావు, శివ తదితరులు ఉన్నారు.

## త్వరలో పొగాకు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు

విశాలాంధ్ర- పెదనంది పాడు: పత్తిపాడు నియోజకవ ర్గంలోని కాకుమాను, పెదనందిపాడులో త్వరలో పొగాకు కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయనున్నట్లు స్థానిక ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు అన్నారు. ఆదివారం పర్చూరు శాసనసభ్యులు ఏలూరి సాంబశివరావుతో కలిసి ఆయన పెదనందిపాడు వ్యవసాయ మార్కెట్ యార్డులోని గోడౌన్ లను పరిశీలించారు. రైతులు అధైర్య పడవద్దని చిట్టచివరి రైతు వరకు పొగాకు కొనుగోలు చేయడం జరుగుతుందని ఎమ్మెల్యేలు రైతులకు భరోసానిచ్చారు.

# సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలి

విశాలాంధ్ర-మంగళగిరి : కేంద్రంలోని బీజేపీ ప్రభు త్వం కార్మిక హక్కులను హరించే లేబర్ కోడ్స్ రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ జూలై 9వ తేదీన జరిగే దేశవ్యాప్త సార్వ త్రిక సమ్మెలో కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కార్మిక సంఘాల నాయకులు పిలుపునిచ్చారు. మంగళగిరి సిఐటీయూ కార్యాలయంలో ఏఐటీయూసీ, సీఐ టీయూ, ఏఐఎఫ్ టీయూ న్యూ, వైఎస్సార్‌సీపీ టీయూ సంఘాల ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం ఆది వారం జరిగింది. ఈ సమావేశంలో వక్తలు మాట్లా డుతూ కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం గతంలో అనేక సంవత్సరాలు పోరాటాలు చేసి సాధించుకున్న కార్మిక చట్టాలను రద్దు చేశారని అన్నారు. దీని స్థానంలో కార్మిక హక్కులను కాలరాసే నాలుగు లేబర్ కోడ్స్ తెచ్చారని విమర్శించారు. దీని వలన కార్మికులు సంఘాలు పెట్టుకునే అవకాశం ఉండదన్నారు. పని గంటలు పెరుగుతాయన్నారు. కార్మికుల హక్కుల గురించి ప్రశ్నించేందుకు కూడా అవకాశం ఉండదని విమర్శించారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఎని మిది గంటల పనిదినాన్ని 12 గంటలకు పెంచుతూ నిర్ణయం తీసుకుందని విమర్శించారు. ఈ నిర్ణయాన్ని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. సార్వత్రిక సమ్మెను జయప్రదం చేసేందుకు మంగళగిరి పట్టణం లోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలకు, ప్రైవేటు సంస్థలకు సమ్మె నోటీసులు ఇవ్వాలని సమావేశం తీర్మానించింది. జూలై 7, 8 తేదీలలో మైక్ ప్రచారం నిర్వహించాలని తీర్మానించడం జరిగింది. ఈ సమావేశంలో ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి అన్నవరపు ప్రభాకర్, సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి చిన్ని తిరుపతయ్య, పట్టణ సహాయ కార్యదర్శి నందం బ్రహ్మేశ్వరరావు, 17వ వార్డు శాఖ కార్యదర్శి గండికోట దుర్గారావు, ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిల్లలమర్రి నాగేశ్వరరావు, బాపనపల్లి వెంకటేశ్వరరావు, సీఐటీయూ జిల్లా నాయకులు ఎస్ఎస్ చెంగయ్య, వీవీ జవహర్‌లాల్, పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు వై.కమలాకర్, ఎం.బాలాజీ, సీనియర్ నాయకులు జేవీ రాఘవులు, నాయకులు టి.శ్రీరాములు, ఏఐఎఫ్‌టీయూ న్యూ నాయకులు కె.కోటేశ్వరరావు, వైఎస్సార్ టీయూ నాయకులు ఆర్.శ్రీనివాస్ రాజు, నక్క నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## ‘ప్రాక్టికల్ యోగ’ పుస్తకావిష్కరణ

విశాలాంధ్ర- గుంటూరు సిటీ: ప్రపంచవ్యాప్తం గా భారతీయ సనాతన ధర్మా నికి చెందిన యోగ ప్రక్రి యను ప్రజలు ఆమోదం చారని, యోగ సాధకుల సంఖ్య కోట్లాదిగా ఉండబో తోందని గుంటూరు తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే మహమ్మద్ నసీర్ అహ్మద్ పేర్కొన్నారు. స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆదివారం స్వామి వివేకానంద యోగ కేంద్రం ప్రధాన గురువు ఆళ్ల రాజేశ్వరరావు గురూజీ రచిం చిన “ప్రాక్టికల్ యోగ” పుస్తకా విష్కరణ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఎమ్మెల్యే నసీర్ అహ్మద్ ప్రాక్టికల్ యోగ పుస్తకావిష్కరణ చేశారు. ఈ సందర్భంగా రాజేశ్వర రావు గురూజీ మాట్లాడుతూ నిత్య ప్రాణాయామాలతో వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందని, సూర్య నమస్కారాల ద్వారా శరీర దృఢత్వం, ధ్యానం ద్వారా ఏకాగ్రత సాధించవచ్చని వివరించారు. ఎపెక్స్ ఇంగ్లీష్ విద్య సంస్థల డైరెక్టర్ కె.నాగేశ్వరరావు మాట్లాడుతూ తమ దగ్గర శిక్షణకు వచ్చే విద్యార్థులకు యోగ ప్రాధాన్యత గురించి తెలియజేస్తామన్నారు. యోగ సాధన ద్వారా పోటీ పరీక్షలకు వెళ్లే వారు మానసికంగా దృఢత్వం సాధిస్తారని, ఏకాగ్రత పెరుగుతుందని వివరించారు. కార్యక్రమంలో టీడీపీ జిల్లా కార్యదర్శి ఎర్రగోపు నాగేశ్వరరావు, న్యాయవాది పులిపర్తి శ్రీనివాస్, దళవాయి సుబ్రహ్మణ్యం, యోగ గురువులు మల్లిపెద్ది ప్రసాద్, బైసు మల్లికార్జున్, శంకర్, వేణుమాధవ్, దేవి, స్రవంతి, వెంకటరమణ, పలువురు యోగ సాధకులు పాల్గొన్నారు.

## విద్యాహక్కు చట్టం ప్రవేశాలకు విద్యార్థులు ఎంపిక : డీఈవో

విశాలాంధ్ర-నరసరావుపేట: విద్యాహక్కు చట్టం కింద ప్రైవేటు పాఠశాలల్లో 2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించి 25శాతం ఉచిత ప్రవేశాలకు పల్నాడు జిల్లాలో రెండవ రౌండ్‌లో 73 మంది విద్యార్థుల ఎంపిక అయ్యారని జిల్లా విద్యాశాఖాధికారి ఎల్ చంద్రకళ, సమగ్ర శిక్ష అడిషనల్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ వి సుబ్బారావు తెలిపారు.

ఎంపిక అయిన విద్యార్థుల మొబైల్ నెంబర్ కి మెసేజ్ పంపించామని, విద్యార్థుల జాబితా మండల కార్యాలయాలలో అందుబాటులో ఉంటాయని తెలియచేశారు. ఎంపిక అయిన విద్యా ర్థులు, వారి తల్లిదండ్రులు తగు ఆధారాలతో జూన్ 28వ తారీఖు లోపు పాఠశాలలో సంప్రదించి అడ్మిషన్ నిర్ధారించుకోవాలని, సదరు విషయాన్ని మండల కార్యాలయాలలో తెలియచేసి ఆన్‌లైన్‌లో కూడా నిర్ధారించాలని తెలియచేశారు. ప్రైవేటు పాఠశాలల వారు తగు కారణం లేకుండా అడ్మిషన్ తిరస్కరిం చరాదని తెలియచేశారు. మండల విద్యాశాఖాధి కారులు విద్యార్థులందరూ చేరే విధంగా చర్యలు తీసుకోవాలని తెలియచేశారు. మండల విద్యాశాఖాధికారులు చేరిన మరియు చేరని విద్యార్థుల జాబితాతో నిర్ధారణ పత్రం జిల్లా కార్యాలయంలో జూన్ 28లోపు సమర్పించాలని తెలియచేశారు.

## విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు అందజేత

విశాలాంధ్ర-తెనాలి : విద్యార్థులు క్రమశిక్షణతో విద్యనభ్యసించి ఉత్త మ పౌరులుగా ఎదగాలని కుమార్ పంప్స్ అధినేత కొత్త సుబ్రహ్మణ్యం చెప్పారు. పదో తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన ఆరు మున్సి పల్ హైస్కూల్లకు చెందిన విద్యా ర్థులకు 49 వేల రూపాయలు ప్రతిభా పురస్కారాలు అందజే శారు. ముఖ్య అతిథిగా ఆయన మాట్లాడుతూ, విద్యార్థులు విద్యతో పాటు వివిధ రంగాలలో ప్రతిభను చూపాలన్నారు. సభకు ట్రస్ట్ అధ్య క్షుడు ఇవిఎల్‌వి అప్పారావు అధ్యక్షత వహించి మాట్లాడుతూ, విజయాలు సాధించడానికి కష్టపడటమే రాజ మార్గమని, సమయాన్ని సద్వినియో చేసుకుని ఇక ముందు కూడా మంచి మార్కులు సాధించాలని అన్నారు. ఎయస్ఎన్ కళాశాల ప్రిన్సిపల్ రామ్‌చంద్ మాట్లా డుతూ, ట్రస్ట్ వారు ప్రతిభా పుర స్కారాలు అందించడం గొప్ప విష యమని, అంకిత భావంతో విద్య నభ్యసించాలని అన్నారు. గుత్తి కొండ వీర గురుబ్రహ్మాచారి మాట్లా డుతూ ట్రస్ట్ వారు చేస్తున్న సేవలు విద్యార్థులకు వెలుగుబాటని చెప్పారు. సత్యనారాయణ, క్రంకార ప్రసాద్ విద్యార్థులకు చక్కని సందేశం అందించారు. ట్రస్ట్ కోశాధికారి సామ్రాజ్యలక్ష్మీ పురస్కా రాలు అందజేశారు. డాక్టర్ జస్వంత్, అత్తలూరి బాలమురళీకృష్ణ, శాఖమూరి మల్లిఖార్జునరావులను ట్రస్ట్ వారు సన్మానించారు. తన్నీరు శివశంకర్, బూర్లె అరుణకుమారి, రమేష్, శారదలను సత్కరించారు. కార్యక్రమంలో ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి టిసియస్ మేనేజర్, సినీ గేయరచయిత ఈమని వీరేంద్ర, కాంతారావు, కేశవరావు, దుర్గా ప్రసాద్, రమణ, శోభాదేవి,ల రమాదేవి, శ్రీనివాస్ పాల్గొన్నారు. జ్యోత్న వందన సమర్పణ చేశారు.

## మహిళా క్రీడాకారులను వేధించటం దుర్మార్గం

విశాలాంధ్ర- పొన్నూరు: ఏలూరులోని స్పోర్ట్స్ అథా రిటీ ఆఫ్ ఇండియా హాస్టల్లో ఉంటూ శిక్షణ పొందుతున్న మహిళా క్రీడాకారులపై కోచ్ వినాయక ప్రసాద్ లైంగికంగా వేధించడాన్ని వెల్ఫేర్ పార్టీ ఆఫ్ ఇండియా పొన్నూరు నియోజక వర్గం కో కన్వీనర్ దేవి రెడ్డి వెంకటేశ్వరరావు తీవ్రంగా ఖండించారు. గతంలో ఢిల్లీలో రెజ్లింగ్ క్రీడాకారులపై లైంగిక వేధింపులు ఇప్పుడు ఆంధ్రప్రదేశ్‌లో జరుగుతున్న మహిళలపై లైంగిక వేధింపులతో మహిళా క్రీడాకారుల పట్ల దేశవ్యాప్తంగా చులకన భావన ఉందని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వాలు క్రీడాకారుల్లో ప్రతిభను వెలికి తీయవలసిన కోచ్‌లు మహిళా క్రీడాకారులను లైంగికంగా వేధించడం క్షమించరాని నేరమని ఇలాంటి కోచ్‌లను ప్రభుత్వం కఠినంగా శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు.

## జిల్లా ఫుట్‌బాల్ సెలెక్షన్స్‌కు 22 మంది ఎంపిక

విశాలాంధ్ర- గుంటూరు సిటీ: గుంటూరు జిల్లా ఫుట్బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక పేరేచర్ల గ్రౌండ్ నందు జరిగిన జిల్లా ఫుట్ బాల్ జూనియర్ బాయ్స్ కేటగిరి సంబంధించి 42 మంది క్రీడాకారులు పాల్గొనగా, వారి నుంచి 22 మందిని ఎంపిక చేసినట్టు గుంటూరు జిల్లా ఫుట్బాల్ అసోసియేషన్ ప్రెసిడెంట్, స్టేట్ జాయింట్ సెక్రెటరీ కుమ్మర క్రాంతికుమార్, సెక్రటరీ దుర్గ మోహన్ తెలియ జేశారు. త్వరలో జరగబోయే నల్ల మల్ల జోన్ లీగ్ మ్యాచ్‌లో పాల్గొంటారని తెలిపారు.

## ప్రభుత్వ పాఠశాలలను పరిరక్షించాలి

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : ఉపాధ్యాయులు అంకితభావంతో పనిచేసి ప్రభుత్వ పాఠశాలలను పరిరక్షించాలని ఏపీటీఎఫ్ గుంటూరు జిల్లా శాఖ అధ్యక్షుడు కె.బసవలింగారావు ఉపాధ్యాయులకు పిలుపునిచ్చారు. జిల్లా కోర్టు ఎదురుగా ఉన్న జిల్లా కార్యాలయంలో నిర్వహించారు. సమావేశంలో ఏపీటీఎఫ్ జిల్లా కమిటీ సభ్యులు పి.లక్ష్మీనారాయణ, జి.దాస్, చక్కా వెంకటేశ్వరరావు, మూర్తి, వి.కిషోర్ షా, టి.భాస్కర్, జహంగీర్, శ్రీనివాసరావు, శివరా మకృష్ణ, బాలరాజు, వెంకటేశ్వరరావు, కుటుంబరావు, మాలకొండయ్య, మరియరాజు పాల్గొన్నారు.

# డాక్టర్ ఎన్. సుబ్బారావు సెంటర్ ఫర్ కార్డియాక్ కేర్ హాస్పిటల్ ప్రారంభం

## ప్రాంభించిన ఎంపీ కేశినేని శివనాధ్

విశాలాంధ్ర- విజయవాడ లబ్బీపేట : విజయవాడ లో నూతనంగా ఏర్పాటు చేసిన డాక్టర్ ఎన్. సుబ్బారావు సెంటర్ ఫర్ కార్డియాక్ కేర్ హాస్పిటల్ ను విజయవాడ ఎంపీ కేశినేని శివనాధ్ (చిన్ని), ఎమ్మెల్యే లు కామినేని శ్రీనివాస్, గద్దె రామ్మోహన్, ప్రముఖ వైద్యులు డాక్టర్ సోమరాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్డియాలజీ సూపర్ స్పెషాలిటీ, ఆంధ్ర యూరాలజీ అండ్ గైనకాలజీ సెంటర్ ను లాంఛనం గా ప్రారంభించి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఎంపీ కేశినేని శివనాధ్ చిన్ని మాట్లాడుతూ డాక్టర్ ఎన్. సుబ్బారావు గొప్ప పేరున్న వైద్యులు అని, ఆయన పేరుమీద హాస్పిటల్ ఏర్పాటు చేసి ప్రారంభించుకోవడం ఆనందంగా ఉందన్నారు. విజయవాడ కు మరిన్ని హాస్పిటల్ రావాలని, ముఖ్యమంత్రి లక్ష్యాల మేరకు విజయవాడ ను మెడికల్ హబ్ గా మార్చుకోవాలని అభిప్రాయపడ్డారు. అన్ని రంగాలలో టెక్నాలజీ పెరిగిందని ముఖ్యంగా వైద్య వృత్తిలో మోడల్ టెక్నాలజీ పెరిగిందన్నారు. డాక్టర్ మురళీకృష్ణ కుటుంబ సభ్యులు విజయవాడ మీద ప్రేమతో ఇక్కడే హాస్పిటల్ ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు.

మాజీ మంత్రి, ఎమ్మెల్యే కామినేని శ్రీనివాసరావు మాట్లాడుతూ డాక్టర్ మురళికృష్ణ ఆయన తండ్రి పేరిట హాస్పిటల్ ను ప్రారంభించడం అభినందనీయమని అన్నారు. ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించాలని సూచించారు. ట్రీట్మెంట్ తో పాటు రోగులను ఆప్యాయంగా పలకరించాలని డాక్టర్ మురళీకృష్ణ కుటుంబం ఆ తరహా సేవలు అందిస్తారని అభిప్రాయపడ్డారు. ప్రజలు ఇద్దరికే చేతులెత్తి దండం పెడతారని ఒకరు వైద్యులు ఐతే మరొకరు వైద్యుడు అని పేర్కొన్నారు. ఈ హాస్పిటల్ ద్వారా మంచి సేవలు అందించాలని సూచించారు. ప్రభుత్వం తరుపున పూర్తి సహకారం ఉంటుందని స్పష్టం చేశారు.

అనంతరం ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ మాట్లాడుతూ విజయవాడ లో డాక్టర్ ఎన్. సుబ్బారావు హాస్పిటల్ అంటే ఒక ల్యాండ్ మార్క్ అని చెప్పుకొచ్చారు. అలాంటి హాస్పిటల్ కు పూర్వ వైభవం తీసుకువచ్చేలా వారి మూడవ జనరేషన్ హాస్పిటల్ ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. సర్వీస్ తరహాలో ప్రజలకు వైద్య సేవలు అందిస్తారని అభిప్రాయపడ్డారు. వైద్యులు లివింగ్ గాడ్స్ అని దేవుడు ప్రాణం ఇస్తే వైద్యులు ప్రాణం పోస్తారని వెల్లడించారు. ఈ హాస్పిటల్ మంచి వైద్యసేవలు అందించి విజయవాడలో మంచి పేరు సంపాదించాలని ఆకాంక్షించారు. డాక్టర్ మురళీకృష్ణ మాట్లాడుతూ నేడు అతిథుల సమక్షంలో హాస్పిటల్ ప్రారంభించుకోవడం ఆనందంగా ఉందన్నారు. తమ పిల్లలు వరుణ్, పవన్, మనోజ్ వర్షిణి ప్రజలకు ఉపయోగపడాలని ఒపిడి సేవలు ప్రవేశపెట్టామని అన్నారు. పేద, మధ్య తరగతి ప్రజలకు కార్పొరేట్ వైద్యం అందించాలన్న ఉద్దేశంతో వైద్యసేవలు ప్రారంభించామన్నారు. మెడికల్ నాలెడ్జ్ కి అంతు లేదని నిత్యవిద్యార్థి లా నేర్చుకుంటేనే ఉండాలని పేర్కొన్నారు. అనంతరం డాక్టర్ సోమరాజు మాట్లాడుతూ డాక్టర్ మురళీకృష్ణ కుటుంబసభ్యులు వైద్య వృత్తిలో ఉండటం గర్వకారణమని అన్నారు. వైద్యం లో అనేక మార్పులు వచ్చాయని చాల ట్రీట్మెంట్ లు డే కేర్ క్లినిక్ తరహాలో మారాయని ఇది శుభపరిణామం అన్నారు. అనారోగ్యం వచ్చాక ఆసుపత్రిలో చేరడం కాదని.. ఆ అనారోగ్యం దరిచేరకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ ఆసుపత్రిని దినదినాభివృద్ధి చెంది మంచి వైద్య సేవలు అందించాలని ఆకాంక్షించారు. అనంతరం యూరాలజిస్ట్, రోబోటిక్ సర్జన్ డాక్టర్ మనోజ్ తుమ్మల మాట్లాడుతూ తాను టాటా మెమోరియల్ కాన్సర్ ఇనిస్టూట్ లో రెండు సంవత్సరాల పాటు యూరో ఆంకాలని, రెబోటిక్ ఫెలో షిప్ చేసానని చెప్పారు. పుట్టిన ఊరు కు వైద్యం సేవలు చేయాలన్న ఉద్దేశంతో ఆసుపత్రిని ప్రారంభించామని అన్నారు. కోతలేకుండా సర్జరీ చేయడం ప్రత్యకత అని చెప్పారు. తమ ఆసుపత్రిలో గుండె జబ్బులతో పాటు కిడ్నీ సంబంధిత వ్యాధులు, గర్భకోశ వ్యాధులతో పాటు, యూరాలజీ వైద్య సేవలు అందిస్తారని అన్నారు. ఆధునిక లేపరోస్కోపిక్ గైనకాలజీ సేవలు అందించేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలియజేశారు.

## సోనీ ఇండియా నుంచి సరికొత్త బ్రావియా 8 2 క్యూడీ-ఓఎల్ఈడీ సిరీస్

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): బ్రావియా 8 2 సిరీస్ విడుదల చేస్తోన్నట్లు సోనీ ఇండియా వెల్లడించింది. ఇది దాని అపూర్వ విజయం సాధించిన టెలివిజన్ల శ్రేణికి విప్లవాత్మకమైన జోడింపు. ఈ కొత్త సిరీస్ అత్యాధునిక క్యూడీ-ఓఎల్ఈడీ టెక్నాలజీని అధునాతన ఏఐ ప్రాసెసర్ ఎక్స్ఆర్ తో మిళితం చేసి సాటిలేని చిత్ర నాణ్యత, జీవితపు తరహా ఆడియో అనుభవాలను అందిస్తుంది. ఆధునిక వీక్షకుడి అభిరుచులకు అనుగుణంగా రూపొందించబడిన బ్రావియా 8 2 సిరీస్ పరిపూర్ణ నలుపు, ఖచ్చితమైన షాడో వివరాలు, డైనమిక్ కాంట్రాస్ట్‌ను అందిస్తుంది. అదే సమయంలో అకౌస్టిక్ సర్ఫేస్ ఆడియో ప్లస్ డాల్బీ విజన్ అట్మాస్, ప్రముఖ స్ట్రీమింగ్ సేవల సహకారంతో అభివృద్ధి చేయబడిన వివిధ స్టూడియో కాలిబ్రేటెడ్ మోడ్‌లతో ధ్వనిని అందిస్తుంది.

## స్పందన ఆధ్వర్యంలో యోగా వేడుకలు

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): స్పందన వాకర్స్ క్లబ్, స్పందన సేవా సమితి ఆధ్వర్యంలో ఆదివారం ప్రశాంతినగర్‌లో యోగా డే వేడుకలు జరిగాయి. యోగా ప్రదర్శించిన 35 మంది మిత్రులకు బహుమతులతో పాటు ప్రశంసపత్రాలు అందజేశారు. జిల్లా స్థాయిలో యోగా పోటీలకు ఎన్నికైనా పి.శ్యామల, కే.రాజ్యలక్ష్మీ, జీ.నాగార్జునను ఘనంగా సన్మానించారు. పందిరి వాసు రూ.20వేలు విరాళం ఇచ్చిన నగదుతో టీ షార్టులను 55 మందికి పంపిణీ చేశారు. రోడ్డుప్రమాదంలో గాయపడిన మహిళలకు రూ.15వేలు, పేద విద్యార్థికి రూ.10వేలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో స్పందన సేవా సమితి, స్పందన వాకర్స్ క్లబ్ అధ్యక్షులు ఇమ్మానేని కృష్ణప్రసాద్, ప్రధాన కార్యదర్శి యం.సాంబశివరావు, క్లబ్ కార్యదర్శి డి.మురళి, యోగా మాస్టర్ కళ్యాణం నరసింహామూర్తి, వాకర్స్ గవర్నర్ విజయలక్ష్మీ, ట్రెజరర్ బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

## మోడల్ స్కూల్‌లో యోగాంధ్ర

విశాలాంధ్ర-విజయవాడ స్పోర్ట్స్ : అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని విజయవాడ రూరల్ మండలంలోని మోడల్ స్కూల్‌లో యోగా ఆంధ్ర కార్యక్రమం ఉదయం ఆరు గంటల నుండి 9 గంటల వరకునిర్వహించినట్లు ప్రధాన ఉపాధ్యాయుడు యూసుఫ్ ఆధ్వర్యంలో తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది విద్యార్థినీ, విద్యార్థులు మధ్యాహ్న భోజనం తయారు చేయు సిబ్బంది, కార్యక్రమం ఘన విజయానికి ముఖ్య కారకురాలైన కేర్ 'టు- యాక్షన్ కోఆర్డినేటర్ జ్యోతి, సిబ్బంది, నవజీవన్ సంస్థ నుండి పద్మ తులసి, చైల్డ్ ఫండ్ నుండి సంధ్యా భవాని , తదితరులు పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్‌లో ఈస్ట్ మ్యాన్ క్లీన్ ఎనర్జీ విస్తరణ

విశాలాంధ్ర-విజయవాడ: ఈస్ట్ మ్యాన్ ఆటో, పవర్ లిమిటెడ్ అనేది ఒక సోలార్ ఎనర్జీ ఉత్పత్తులకు సంబంధించిన తయారీ సంస్థ. అది దాని పాదముద్రని ఆంధ్రప్రదేశ్ వరకు శక్తివంతమైన లైన్ అప్, అత్యధిక పనితీరుతో సోలార్ ఉత్పత్తులను అందిస్తుంది. మన్నికైన, నిలకడైన శక్తి కోసం పెరుగుతున్న డిమాండ్‌కు సమాధానంగా ఈస్ట్ మ్యాన్ ఇప్పుడు గ్రిడ్ టై ఇన్వెర్టర్స్, హైబ్రిడ్ ఇన్వెర్టర్లు, ఆఫ్ గ్రిడ్ ఇన్వెర్టర్లు, లీడ్ యాసిడ్, లిథియం బ్యాటరీలు, సోలార్ ప్యానల్స్‌ను అందిస్తుంది. వాటన్నటినీ గృహ అవసరాలకు, కమర్షియల్, పరిశ్రమలో వాడుక కోసం తయారు చేసారు.

## ప్రధాన ఉపాధ్యాయుల ఆత్మీయ సమ్మేళనం

విశాలాంధ్ర నందిగామ:- జిల్లా ప్రధానోపాధ్యాయుల మరియు మండల విద్యాశాఖాధికారుల సర్వసభ్య సమావేశం మరియు ఆత్మీయ సమావేశము తేజా డివిఆర్ కళాశాల నందిగామ నందు ఆదివారం జరిగింది.ఈ సమావేశంలో ఎన్టీఆర్ జిల్లా కు బదిలీపై వచ్చిన మరియు ప్రమోషన్ పై నూతనముగా జాయిన్ అయినా ప్రధానోపాధ్యాయులకు స్వాగతం పలికి అభినందించారు.ఈ విద్యా సంవత్సరంలో ప్రధానోపాధ్యాయులు నిర్వహించవలసి ఉన్న వివిధ కార్యక్రమాలు,అకాడమీ క్యాలెండర్ పై అవగాహన యాప్ వినియోగంపై అవగాహన, కొత్తగా ప్రవేశపెట్టబడిన హిట్ కార్యక్రమము,నో బ్యాగ్ డే రోజు నిర్వహించవలసిన కార్యక్రమములు,విద్యార్థులకు కొత్తగా ప్రవేశపెట్టబడిన అసైన్మెంట్ బుక్ వినియోగము మరియు ఇతర అంశములపై నిపుణులైన ప్రధానోపాధ్యాయులు క్లుప్తంగా వివరించారు సంఘం బలోపేతంకి కావాల్సిన ప్రణాళికలను అందరు కలిసి చర్చించటమైనది. రాబోయే జిల్లా నూతన కమిటీ ఎన్నికకు కావాల్సిన ప్రణాళికను రూపొందించడం మరియు సభ్యత్వ నమోదు కార్యక్రమం గురించి చర్చించడమైనది. కార్యక్రమం అనంతరం లంచ్ ఏర్పాటు చేయడమైనది. జిల్లా ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాశాఖ అధికారులు అధ్యక్షులు ఆర్. రాంబాబు నాయక్,ఈ ఎల్ సి కేశవరావు,ప్రధాన కార్యదర్శి అధ్యక్షులు ప్రసాద్,కోశాధికారి సిహెచ్ వెంకటనారాయణ స్టేట్ కౌన్సిలర్స్ సుధాకర్ మరియు నోముల శ్రీనివాస్ వీరితోపాటు సీనియర్ ప్రధానోపాధ్యాయులు ఆళ్ల రాంబాబు,మండల విద్యాశాఖ అధికారులు పద్మ,కెనడి,శ్యాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల సమస్యలపై పోరాటం

విశాలాంధ్ర-వీరులపాడు : జర్నలిస్టులపై భౌతిక దాడులు, అక్రమ కేసులు బనాయిస్తే చూస్తూ ఊరుకోబోమని ఏపీయూడబ్ల్యూజే ఎగ్జిక్యూటివ్ మెంబర్, వీరులపాడుమండల ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు జీవీఎస్ వరప్రసాద్ అన్నారు. ఆదివారం మండలం లోని జుజ్జూరు గ్రామంలో గల ప్రెస్ క్లబ్ నందు మండల విలేకరుల సమావేశం జీవీఎస్ వరప్రసాద్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత కొంతకాలంగా పత్రికలలో వార్తలు ప్రచురించిన సందర్భంలో కొంతమంది విలేకరులపై రాజకీయ పార్టీ ల నాయకులు భౌతికంగా దాడులను చేయడం జరిగిందని, అదే విధంగా మరి కొంతమందిపై సెక్షన్ 3 కేసులను సైతం బనాయించడం జరిగిందని ఇటువంటి చర్యలు ప్రజాస్వామ్యానికి మంచిది కాదని అన్నారు.అంతేకాక పత్రికా రంగం ప్రజాస్వామ్యానికి మూల స్తంభాలలో ఒకటని పత్రికా స్వేచ్ఛను హరిస్తామంటే తాము చూస్తూ ఊరుకోమని వివిధ రాజకీయ పార్టీల నాయకులను ఆయన సున్నితంగా హెచ్చరించారు. పత్రికా విలేకరులు వార్తలు ప్రచురించే సమయంలో ఏమైనా తమకు ఇబ్బందిగా అనిపిస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకునే వెలుసుబాటు ఉందని అంతేగాని భౌతికంగా దాడులు చేసి కేసులు నమోదు చేస్తే తాము కూడా చట్టపరంగానూ, న్యాయపరంగానూ పోరాడుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ కార్యదర్శి ఐలపోగు రవికుమార్, కేసర వెంకటరత్నం, షేక్ లాల్ అహ్మద్ గౌస్, షేక్ గౌస్ (జూనియర్) వివిధ పత్రికల మండల రిపోర్టర్లు పాల్గొన్నారు.

## సినీ స్వర సౌరభం చిత్ర గీతాలాపనం

విశాలాంధ్ర-విజయవాడ కల్చరల్ : అంతర్జాతీయ సంగీత దినోత్సవం సందర్భంగా సింధు ఈవెంట్స్ అండ్ ఎంటర్టైన్మెంట్ సమర్పణలో జరిగిన చిత్ర గీతాలాపన శ్రోతల మదిని హుషారెక్కిస్తూ సినీ స్వరాలను గుబాళింప చేసింది. రాణి, శ్రేయ, కృష్ణ సింధు, సత్య, ఉదయకాంత్ లు నాటి నేటి మేటి చిత్రాలలోని సంగీత సాహిత్య మాధుర్యాన్ని పంచే పాటలను రస రమ్యంగా పాడి శ్రోతలను తన్మయులను చేశారు. గాయకుడు, సంస్థ వ్యవస్థాపకుడు వి శ్రీనివాస్ పర్యవేక్షించారు. శివ, సురేష్, నాని, బెనర్జీ, వెంకట్, ప్రసాద్ లు వాద్య సహకారం అందించారు. నిర్వహణ కృష్ణ సింధు చేశారు.